ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
పల్నాడు జిల్లా వార్తలు
5
శుక్రవారం 3 మే 2024

ఎమ్మెల్యే, వైసీపీపై వ్యతిరేకత

ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ప్రజా సమస్యలను పట్టించుకోలేదని, నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని స్థానిక ప్రజాప్రతినిధిపై ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఓ దుర్ఘటనలో చనిపోయిన వ్యక్తికి వచ్చిన సీఎం సహాయ నిధి చెక్కులో కూడా లంచం అడిగారని ఆరోపించారు. ఎమ్మెల్యేతో పాటు వైసీపీ పాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ఎన్నో అక్రమాలు జరిగాయని, నియోజకవర్గంలో మంత్రి చేసిన అవినీతి గురించి చెపుతున్నారు. వైసీపీ పాలనలో ఆస్థులకు రక్షణ లేకుండా పోయిందని చెపుతున్నారు.



సేవకుడిలా.. ఉంటా

- మే 13 తేదీ కోసం ఎదురు చూస్తున్న ఓటర్లు
- మార్పు కోరుకుంటున్న నియోజకవర్గ ప్రజలు
- ఆంధ్రజ్యోతితో సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మే 2: ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. ప్రజా సేవకుడిలా ఉంటాను. నియోజకవర్గ ప్రజాగళాన్ని అసెంబ్లీలో వినిపించి స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తా.. అని సత్తెనపల్లిలో కూటమి తరపున టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కలుపుకుని నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నికల ప్రచారంలో కన్నా దూసుకెళ్తున్నారు. ప్రతి ఇంటి గడపను తొక్కి, ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రత్యర్థికి అందనిరీతిలో కన్నా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలకు చాలాముందుగానే నియోజకవర్గ ఇన్‌చార్జిగా కన్నాను ప్రకటించింది. అప్పటి నుంచే ఆయన అటు పార్టీ కార్యక్రమాలతో పాటు ఇటు ప్రజా సమస్యలపై గళమెత్తుతూ ఓటర్లకు చేరువైన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. వివిధ అంశాలపై ఆయన అభిప్రాయం.. మాటల్లోనే..

ప్రచారం.. స్పందన

ప్రచార సరళిలో ప్రజా స్పందన బాగుంది. ఎక్కడికి వెళ్లినా యువత, మహిళల ఆదరణ చూపుతున్నారు. ఐదేళ్లలో విద్యుత్ చార్జీలు పెరిగాయి. సామాన్యులు బతకడం కష్టంగా మారింది. పెరిగిన నిత్యావసరాల ధరలు, వివిధ రకాల పన్నులతో ప్రజలు విసిగిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఉద్యోగ అవకాశాలొస్తాయనే నమ్మకంతో నిరుద్యోగులు ఉన్నారు. అరాచక పాలన పోవాలని మే 13 తేదీ కోసం ఎదురు చూస్తున్నారు. వైసీపీ అరాచక ప్రభుత్వం పోయి ప్రజాసంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

సొంతమనిషిలా ఆదరణ

నియోజకవర్గంలో ఎక్కడికి ప్రచారానికి వెళ్లినా ప్రజలు సొంత మనిషిలా ఆదరిస్తున్నారు. పూలు చల్లుతూ, మేళ తాళాలతో స్వాగతం పలుకుతున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత కావచ్చు, చంద్రబాబుపై నమ్మకం, అభిమానం కావచ్చు మహిళల నుంచి స్పందన ఎక్కువగా కన్పిస్తోంది. జాబ్ క్యాలెండర్ విషయంలో యువత కసిగా ఉంది.

ప్రజలు ప్రస్తావిస్తున్న సమస్యలు

తాగునీటి సమస్య, సాగర్ కాలువల మరమ్మతులపై ప్రజలు ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు. అచ్చంపేట రోడ్డులో రైల్వే గేటు వద్ద పై ఓవర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని కోరుతున్నారు. సత్తెనపల్లి నుంచి కొండమోడు వరకు నాలుగు రోడ్లుగా నిర్మించాలని, గోదావరి - పెన్నా నదుల అనుసంధానం ప్రాజెక్టును పూర్తి చేయాలని, సత్తెనపల్లిలో డంపింగ్ యార్డు, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రాజధాని అమరావతి కావాలని కోరుకుంటున్నారు. సమస్యలు, అభివృద్ధిపై పాలకులు పట్టించు కోలేదని ప్రజలు వాపోతున్నారు.

పరిష్కారాలు హామీలు

అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ప్రజల సమస్యలన్నింటినీ ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తా. నియోజకవర్గ వ్యాప్తంగా అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయటంతో పాటు మౌలిక వసతులు కల్పిస్తా.

కదిలించిన ఉదంతాలు

ప్రచారంలో రాజుపాలెం మండలం బలిజేపల్లితో పాటు పలు గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేయించారని వాపోయారు. వైసీపీ చేసిన తప్పులను, అవినీతిని కప్పి పుచ్చుకునేందుకు ప్రశ్నించిన నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేయించి జైళ్ళకు పంపించారు. ఆయా కుటుంబాలకు జరిగిన అన్యాయాలు తెలిసి కదిలిపోయా.

టీడీపీ మేనిఫెస్టోపై స్పందన

టీడీపీ మేనిఫెస్టో ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఉచిత గ్యాస్ సిలిండర్లు, బస్సు ప్రయాణం, తల్లికి వందనం, ఆడపడుచు నిధిపై మహిళల్లో స్పందన వస్తోంది. నిరుద్యోగ యువతలోకి మేనిఫెస్టో దూసుకుపోతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ పథకాల పునరుద్ధరణపై ఆశగా ఉన్నారు.

నాడు - నేడు అద్భుతం అన్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లోని సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించామన్నారు. రెండు విడతల్లో చేపట్టిన నాడు-నేడు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలో 3161 పాఠశాలల్లో వేల పనులు చేపట్టారు. ఆర్భాటపు ప్రకటనలతో సరిపుచ్చిన ప్రభుత్వం నిధులు విడుదలపై నిర్లక్ష్యం చూపింది. దీంతో పలు పాఠశాలల్లో అరకొరగా.. కొన్ని దగ్గర్ల సగంలో ఆగి పోయి.. మరికొన్ని పాఠశాలల్లో అయితే మొదలే కాని పనులతో నాడు-నేడు అధ్వానంగా మారింది. రెండు విడతల్లోనూ పనులు సక్రమంగా జరగక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వచ్చింది. మూడు జిల్లాల్లో రూ.699.25 కోట్లు పనులు చేపట్టగా రూ.352.82 కోట్లు మాత్రమే విడుదల అయ్యాయి. అంటే సగం పనులు కూడా సక్రమంగా జరగలేదని అర్థమవుతోంది. నిధులు కొరతతో వందల పాఠశాలల్లో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కొన్ని పాఠశాలల్లో పనులను సాగదీస్తున్నారు. అయితే అధికార పార్టీ నేతలు గత కొన్ని రోజులుగా ఎన్నికల ప్రచారంలో నాడు-నేడు మా గొప్ప అంటూ ఆర్భాటపు ప్రకటనలు చేసుకుంటున్నారు.



నరసరావుపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడాదిగా నిలిచిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు

నాడు.. నేడు.. ఎక్కడికక్కడే

- నిధులు ఇవ్వక సాగని పనులు
- ప్రకటనల్లో గొప్ప.. ఆచరణలో అధోగతి
- చిత్తశుద్ధి లోపంతో పనుల పురోగతి అంతంతే
- విద్యా సంవత్సరం ముగిసినా పూర్తి కాని పనులు

పల్నాడు జిల్లాలో..

పల్నాడు జిల్లాలో 1298 పాఠశాల ల్లో పనులు చేపట్టారు. రూ.312 కోట్లు వ్యయం అంచనా వేశారు. అయితే ఇప్పటికి రూ.148.40 కోట్ల విలువైన పనులు మాత్రమే పూర్త య్యాయి. 8,330 పనులకుగాను 5,268 పనులు పురోగతిలో ఉన్నాయి. 3,057 పనులు ఇంకా ప్రారంభమే కాలేదు. 175 ప్యాకేజీల కింద 759 అదనపు తరగతి గదుల నిర్మాణం మంజూరయ్యాయి. 26 ప్యాకేజీల్లో మాత్రమే గదుల నిర్మాణం పూర్తయి నట్టు అధికారిక లెక్కలు తెలియజేస్తున్నాయి. 547 పాఠశాలల్లో మరుగు దొడ్ల బ్లాక్‌ను నిర్మించడం, ఉన్నవాటి కి మరమ్మతులకు సంబంధించి 352 పాఠశాలల్లోనే పనులు పూర్తయ్యాయి. 91 పాఠశాలలకు ప్రహరీల నిర్మాణం చేపట్టగా 29 పనులు మాత్రమే పూర్తి చేశారు. విద్యుత్ సరఫరా కోసం 553 పనులు చేపట్టగా 458 పనులు పూర్తయ్యాయి. మరమ్మతుల పనులు 913 చేపట్టగా 284 పనులను మాత్రమే పూర్తి చేశారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నాడు నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేశాం.. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాం.. అంటూ ముఖ్యమంత్రి జగన్ చెప్తోన్న గొప్పలు క్షేత్రస్థాయిలో ఎక్కడా కానరావడంలేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే చెప్తున్నారు. చెప్పేది ఒకటి చేసేది ఒకటిగా జగన్‌మామ తీరుందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందే కాని అరకొరగా విడుదలతో సరిపెట్టింది. దీంతో పూర్తి చేసిన పనులకే బిల్లులు మంజూరు కాకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. రెండేళ్లుగా.. రెండు విడతల్లో చేపట్టిన పనులు మూడో ఏడు విద్యా సంవత్సరం ఆరంభం అవుతున్నా ఒక కొలిక్కిరాలేదు. అంటే రెండు వేసవి సెలవులు ముగిసినా పనులు పూర్తి చేయడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారన్న విమర్శలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వస్తున్నాయి. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన నాడు నేడు పథకం నిధుల లేమితో అబాసుపాలవుతున్నది. నాడు నేడులో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన మాటేమో కాని విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. నిధులు కొరతతో ఎక్కడికక్కడే పనులు నిలిచిపోయాయి. కొన్ని చోట్ల తరగతి గదులు నిర్మాణ సామగ్రితో నిండిపోగా విద్యార్థులకు పాఠాలను ఆరుబయట చెట్ల కింద నిర్వహించాల్సిన దుస్థితిని ఎదుర్కొన్నారు. విద్యా సంవత్సరం ముగిసేవరకు పాఠశాలల్లో నాడు నేడు పనులు ఒక కొలిక్కి రాలేదు. మొత్తం మీద నాడు నేడు పనులపై పాలకుల చిత్తశుద్ధి లోపంతో పురోగతి అంతంతమాత్రంగానే ఉన్నా పాలకులు గొప్పగా ప్రకటించుకుంటున్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నాడు నేడు పథకం రెండో విడతలో చేపట్టిన పనులు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. పనులకు నిధులు విడుదల కావడంలేదని పాఠశాలల పేరెంట్స్ కమిటీలు చెబుతున్నాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో రెండో విడతలో 3,138 పాఠశాలల్లో రూ.699.28 కోట్లతో పనులు చేపట్టారు. ఈ నిధులు మంజూరు చేసినట్లు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించి విడుదలలో చతికిలపడింది. రూ.348.06 కోట్లు మాత్రమే ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. నిధులు సకాలంలో విడుదల కాకపోతుండటంతో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలు పనులను నిలిపివేశాయి. స్కూల్స్‌లో మౌళిక వసతులు కల్పించక పోవడంతో విద్యార్థులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. నిధుల లేమితో పాఠశాలల్లో పనులు ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితులు కానరావడంలేదు. నాడు నేడు పేరుతో పలు పాఠశాలల్లో ఉన్న తరగతి గదులను కూల్చివేశారు. నిధుల విడుదలలో జాప్యంతో నూతన గదులు నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు తరగతి గదుల సమస్య నెలకొంది. సొంత డబ్బుతో పనులు చేసేందుకు కమిటీలు ముందుకు రావడంలేదు. పనులు చేసి బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కమిటీ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.



నరసరావుపేట : ములకలూరులో ఏడాదిగా పునాదులు దశ దాటని తరగతి గది నిర్మాణం

గుంటూరు జిల్లా..

గుంటూరు జిల్లాలో 919 పాఠశాలల్లో రూ.203.94 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. ఇప్పటికి రూ.111.62 కోట్ల పనులు మాత్రమే పూర్తయ్యాయి. 6,523 పనులు చేపట్టగా 2,748 పనులు మాత్రం పురోగతిలో ఉన్నాయి. 2,379 పనులు ఇంకా ప్రారంభమే కాలేదు. 75 పాఠశాలల్లో 58 ప్యాకేజీల్లో 253 అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టగా పది ప్యాకేజీల్లో మాత్రమే గదుల నిర్మాణం పూర్తి చేశారు. 394 పాఠశాలల్లో మరుగుదొడ్ల బ్లాక్ నిర్మాణం, ఉన్నవాటికి మరమ్మతులు చేపట్టాల్సి ఉండగా 237 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తయ్యా యి. 100 పాఠశాలలకు ప్రహరీ పనులకు 25 పాఠశాలల్లో మాత్రమే పూర్తి చేశారు. 397 విద్యుత్ పనులకు 264 పూర్తయ్యా యి. 745 మరమ్మతుల పనులకు 191 పూర్తి చేశారు.

బాపట్ల జిల్లా..

బాపట్ల జిల్లాలో 944 పాఠశాలల్లో 183.31 కోట్ల అంచనాతో పనులు చేపట్టగా ఇప్పటికి రూ.92.72 కోట్ల పనులు మాత్రమే పూర్తయ్యాయి. 6,274 పనులకు 4,104 పనులు పురోగతిలో ఉన్నాయి. 2,083 పనులు ఇంకా ప్రారంభమే కాలేదు. 96 ప్యాకేజీల్లో 112 పాఠశాలల్లో 279 అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టగా 16 ప్యాకేజీల్లో మాత్రమే గదుల నిర్మాణం పూర్తి చేశారు. 326 మరుగుదొడ్ల బ్లాక్‌లకు 163 చోట్ల పనులు పూర్తి అయ్యాయి. 78 పాఠశాలలకు ప్రహరీ పనులు మంజూరు కాగా తొమ్మిది పనులు పూర్తయ్యాయి. 327 విద్యుత్ పనులకు 215, 586 మరమ్మతుల పనులకు 157 పూర్తయ్యాయి.

నాడు-నేడు-నిర్లక్ష్యం

నాడునేడులో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన మాటేమో కాని విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. నిధులు రాక కొన్ని.. నిర్లక్ష్యంతో కొన్ని దగ్గర్ల పనులు సక్రమంగా సాగడంలేదు. కొన్ని దగ్గర్ల తరగతి గదులు నిర్మాణ సామగ్రితో నిండిపోగా విద్యార్థులకు పాఠాలను రెండు విద్యా సంవత్సరాల్లో ఆరుబయట చెట్ల కింద నిర్వహించాల్సి వచ్చిందని ఉపాధ్యాయులు వాపోయారు. రెండు విడతల్లో చేపట్టిన పనులు ముందుకు సాగలేదు. పనుల పూర్తిపై అధికారులు నిర్లక్ష్యం వహించారని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలల విలీనంతో తరగతి గదులు చాలక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా గదుల నిర్మాణ పనులను సాగదీస్తున్నారు. పనుల వేగవంతంగా అధికారులు సమీక్షలతో సరిపుచ్చారన్న విమర్శలున్నాయి.

ఇదీ అక్కసు!





మోసం గురూ!

- గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులను ఆపివేసిన వైసీపీ సర్కారు
- ఐదేళ్లుగా నిర్మాణానికి నోచుకోని భవనాలు
- అర్ధాంతరంగా నిలిచిన పనులు
- మార్కెట్ యార్డులో శీతల గిడ్డంగి.. పెద తురకపాలెంలో గిరిజన, ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాలలు
- పెదచెరువులోని సద్భవ్ భవనం.. నిధులు నిలిపివేసిన జగన్ సర్కార్

వారు చేపట్టారని.. వీరు నిలిపేశారు..

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

గత ప్రభుత్వం చేపట్టిన పనులను తాము పూర్తి చేసేది లేదన్నట్టుగా ఐదేళ్ల పాటు జగన్ ప్రభుత్వం వ్యవహరించింది. నరసరావుపేట నియోజకవర్గంలో చేపట్టిన అతి ముఖ్యమైన భవనాలను పూర్తి చేయకుండా నిలిపివేసింది. రైతులు, పేద విద్యార్థులు, ముస్లిం మైనార్టీల ప్రయోజనాల కోసం రూ.కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు ఆపేసింది. శీతల గిడ్డంగి, ముస్లిం మైనార్టీల కోసం సద్భవ్ భవనం, విద్యాభివృద్ధిలో భాగంగా చేపట్టిన ముస్లిం మైనార్టీ, గిరిజన విద్యార్థుల గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ భవనాలు పూర్తికి నిధుల విడుదలను నిలిపివేసి ఆయా వర్గాల ప్రయోజనాలకు జగన్‌మోహన్‌రెడ్డి గండికొట్టారు.

శీతల గిడ్డంగి పనులు..

నరసరావుపేట మార్కెట్ యార్డులో మిరప రైతుల ప్రయోజనాల కోసం టీడీపీ ప్రభుత్వం రూ.5 కోట్ల వ్యయంతో శీతల గిడ్డంగి నిర్మాణం చేపట్టింది. పునాదుల పనులు పూర్తయ్యాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపివేశారు. నియోజకవర్గంలోని మిరప రైతులకు ఎంతో ఉపయోగపడే కట్టడాన్ని నిలిపివేయడం రైతుల పట్ల వైసీపీ ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తోంది. కోల్డ్ స్టోరేజ్ పనులు నిలిపివేయడంలో అన్నదాతల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ ప్రాంత రైతులు పండించే మిరప పంటను గుంటూరు తరలించి అక్కడి శీతల గిడ్డంగులలో నిల్వ చేసుకుంటున్నారు. దీని వలన వ్యయప్రయాసలకు రైతులు గురౌతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా శీతల గిడ్డంగి నిర్మాణంపై దృష్టి సారించకపోవడం గమనార్హం.

ముస్లిం మైనార్టీ విద్యార్థుల రెసిడెన్షియల్ స్కూల్..




నిలిచిన ముస్లిం గురుకుల పాఠశాల భవనం

ముస్లిం మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమాన్ని ఐదేళ్లు గాలికొదిలేసింది. నరసరావుపేట మండలం పెదతురకపాలెంలో చేపట్టిన ముస్లిం మైనార్టీ విద్యార్థుల రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని నిలిపివేసింది. ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ చోద్యం చూస్తోంది. జిల్లాలో ముస్లిం మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టింది. ప్రస్తుత ప్రభుత్వం స్కూల్ నిర్మాణాన్ని దాదాపు ఐదేళ్లుగా పూర్తి చేయలేదు. రూ.15 కోట్ల వ్యయంతో రెసిడెన్షియల్ స్కూల్ తరగతి గదులు, వసతి గృహం, స్టాఫ్ క్వార్టర్స్ భవనాల నిర్మాణం చేపట్టగా ఈ పనులు 40 శాతం మాత్రమే పూర్తయ్యాయి. పూర్తయిన పనులు విలువ సుమారు రూ.6.50 కోట్లు ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు. కాంట్రాక్టర్ పనులను పూర్తిగా నిలిపివేశాడు. వందలాది మంది ముస్లిం మైనార్టీ విద్యార్థుల నాణ్యమైన విద్య, వసతిని కోల్పోయారు.

గిరిజన విద్యార్థుల గురుకుల పాఠశాల..

నరసరావుపేట మండలం పెద తురకపాలెం గ్రామంలో గిరిజన బాలుర గురుకుల స్కూల్స్ నిర్మాణం చేపట్టారు. చేసిన పనులకు బిల్లుల చెల్లింపు జరగకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిర్వహించడంలేదు. రూ.8.2 కోట్ల వ్యయంతో బాలుర గురుకుల పాఠశాల, రూ.9.60 కోట్ల వ్యయంతో బాలికల స్కూల్ నిర్మాణాలను చేపట్టారు. బాలికలకు సంబంధించిన వసతి గృహాల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం రూ.1.40 కోట్లు నాబార్డ్ ఆర్ఐడీఎఫ్ 23వ స్కీమ్ కింద కేంద్రం నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో చేపట్టిన బాలికల గురుకుల స్కూల్, వసతి గృహాల భవనాల నిర్మాణం పూర్తయింది.



నిలిచిన గిరిజన బాలుర గురుకుల పాఠశాల భవనం

బాలికల స్కూల్ భవనాన్ని పూర్తి చేశారు. బాలుర వసతి గృహాలు, బాలుర స్కూల్ భవనాల నిర్మాణాలు నిలిచిపోయాయి. గిరిజన సంక్షేమ శాఖ నిధుల విడుదల కోసం ఇప్పటికే పలు మార్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం బుట్ట దాఖలు చేసింది. ఈ రెండు స్కూల్స్ నిర్మాణాలను పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చి ఉంటే వందలాది మంది విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి అందుబాటులోకి వచ్చేది.

రహదారులు శాఖ కార్యాలయ భవనం..

ఆర్అండ్‌బీ శాఖ నూతన కార్యాలయ భవన నిర్మాణాన్ని చేపట్టింది. ప్రస్తుతం కార్యాలయం ఉన్న ప్రాంగణంలోనే కొత్త భవనం నిర్మిస్తున్నారు. ఆర్‌యూబీ నిర్మాణానికి ఆర్అండ్‌బీ స్థలాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థలానికి మునిసిపాల్టీ నష్టపరిహారం చెల్లించింది. 2018లో రూ.25లక్షలు ఆర్అండ్‌బీకి చెల్లించింది. ఈ నిధు లతో భవనం నిర్మాణం చేపట్టారు. నిధుల కొరతతో పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ఎస్సీ కార్యాలయం కూడా ఇక్కడే ఏర్పాటు చేయడం తో కనీస వసతులు లేక పాత భవనంలోనే అధికారులు, ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇక్కట్లు పడుతున్నారు.



నరసరావుపేటలో నిలిచిపోయిన ఆర్అండ్‌బీ శాఖ కార్యాలయం భవన నిర్మాణం

ముస్లిం మైనార్టీల సద్భవ్ భవనం..

నరసరావుపేట పెద చెరువులోని ప్రస్తుత కలెక్టర్ బంగళా వెనక స్థలంలో అల్పసంఖ్యాకుల సంక్షేమశాఖ అధ్వర్యంలో బహుళ ఉపయోగార్థం టీడీపీ ప్రభుత్వం హయాంలో సద్భవ్ మండప్ భవన నిర్మాణాన్ని చేపట్టారు. శ్లాబ్ స్థాయి వరకు పనులు పూర్తయ్యాయి. రూ.1.43 కోట్ల వ్యయంతో ఈ భవనం నిర్మాణం చేపట్టారు. కేంద్రప్రభుత్వం ఎంఎస్‌డీపీ కింద 60 శాతం నిధులను 2018లో విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు విడుదల చేయలేదు. 2019లో పనులు నిలిచి పోయాయి. ఈ భవనానికి దారి కూడా లేకుండా కలెక్టరేట్ బంగళా ఏర్పాటుతో మూసివేశారు.

పెదచెరువులో నిలిచి పోయిన సద్భవ్ భవన నిర్మాణం



ఇంటి వద్దే 1350 మందికి ఓటు

ప్రత్యేక పోలింగ్ బృందాల ఏర్పాటు • జిల్లాలో 7,8,9 తేదీల్లో ఓటింగ్ ప్రక్రియ

నరసరావుపేట, మే 2: సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా ఎన్నికల సంఘం అమల్లోకి తీసుకొచ్చిన హోం ఓటింగ్(ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగం) ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 85 ఏళ్లపై బడిన వారు 714 మంది, దివ్యాంగులు 636 మంది ఓటు హక్కును ఇంటి వద్దే వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. మొత్తం 1350 మంది ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక పోలింగ్ టీములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీరికి సంబంధిత బీఎల్‌వోల ద్వారా ఫారం 12డీ అందజేసి, హోంఓటింగ్‌కు సమ్మతి తెలిపిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఫారం 12డీని పరిశీలించి ఓటు హక్కును ఇంటి వద్దే వినియోగించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఆమోదించిన తర్వాత హోం టీముల ద్వారా వారి ఇంటి వద్ద ఓటు వేయించుకుని స్వీకరిస్తామన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో హోమ్ ఓటింగ్ ప్రక్రియ 7, 8, 9 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. 7వ తేదీకి ముందు రోజు ఎన్నికల సిబ్బంది హోమ్ ఓటింగ్ వినియోగించుకునే వారికి ముందస్తు సమాచారాన్ని ఇస్తారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

1304 సర్వీస్ ఓటర్లు

జిల్లాలో ఆర్మీ, మిలటరీ సర్వీసులందు పనిచేసే సర్వీస్ ఓటర్లకు ఈటీపీబీఎస్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తామన్నారు. వారి నుంచి పోస్టు ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 1304 మంది సర్వీసు ఓటర్లను గుర్తించామన్నారు.

మద్యం తరలిస్తూ పట్టుబడ్డ వైసీపీ సర్పంచ్
- ఆకస్మిక తనిఖీతో బార్ సీజ్, కేసు నమోదు
- 1056 మద్యం బాటిల్స్ స్వాధీనం

6లో..

11 నుంచి జూన్ 9 వరకు మిర్చి యార్డుకు వేసవి సెలవులు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణదేవరాయలు

సాగు నీరు కావాలా.. సారా కావాలా?

● ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు

బెల్లంకొండ, మే 2: ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తాగు నీరు కావాలా? సారా కావాలా? అని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు ప్రశ్నించారు. గురువారం బెల్లంకొండ మండలంలోని గంగిరెడ్డిపాలెం, నాగిరెడ్డిపాలెం, బెల్లంకొండ, న్యూ చిట్యాల, చంద్రాజుపాలెం, కందిపాడు, పాపాయపాలెం గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పెదకూరపాడు ఉమ్మడి అభ్యర్థి బాష్యం ప్రవీణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ నీరు అందుతుందని, వైసీపీకి ఓటు వేస్తే సారా తయారవుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కావాలన్నా, పరిశ్రమలు రావాలన్నా నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన సూచించారు. బెల్లంకొండ గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గ్రామంలో షాదీఖానా నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. అలాగే బేడ బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని బుడగ జంగాల పెద్దలు కోరారు. అధికారంలోకి రాగానే ఆయా సమస్యల పరిష్కారినికి కృషిచేస్తామన్నారు. పెదకూరపాడు టీడీపీ అభ్యర్థి బాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ అన్నివర్గాలు అభివృద్ధి చెందాలంటే టీడీపీని గెలిపించాలని సూచించారు. వైసీపీని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్, సర్పంచ్ జ్యోతి సముద్రం, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గుంజా గంగారావు, నాగమణి బాయి, రమాదేవి, వీరాంజనేయులు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పెమ్మసాని సవాల్‌ని స్వీకరించే దమ్ముందా ?

● టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు,మే 2(ఆంధ్రజ్యోతి): జగన్ రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే ఆస్తుల సంపాదనపై గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విసిరిన సవాల్‌ను స్వీకరించాలని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం గుంటూరులోని డాక్టర్ పెమ్మసాని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డబ్బు కోసం, పదవుల కోసం హత్యలు చేయటం.. చేయించటం వైఎస్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్యని అన్నారు. జగన్ నీలి మీడియాలో పెమ్మసానిపై తప్పుడు కథనాలు ప్రసారం చేయటంపై తీవ్రంగా మండిపడ్డారు. తాత రౌడీషీటర్, తండ్రి ఫ్యాక్షనిస్టు, ఆయన ఆర్థిక నేరస్థుడు.. స్థూలంగా వైఎస్ కుటుంబ చరిత్ర ఇదని దుయ్యబట్టారు. పెమ్మసాని, వైఎస్ కుటుంబం ఆర్థికంగా ఎది గిన తీరుపై వైసీపీ నేతలకు దమ్ముంటే బహిరంగచర్చకు రావాలని సవాల్ విసిరారు. పెమ్మసాని మాటల తూటాలకు తాడేపల్లి ప్యాలెస్ కంపించిపోతుం దన్నారు. పదవ తరగతి పేపర్ లీకేజ్ కేసులో జైలుపాలైన జగన్‌కు, ఎంసెట్ మెడికల్ విభాగంలో 26వ ర్యాంక్ సాధించిన పెమ్మసానికి పోలికేంటని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి డిగ్రీ ఎక్కడ చదివాడో ఈ రోజుకు కూడా సమాధానం లేని ప్రశ్నగానే మిగిలిపోయిందని ఎద్దేవాచేశారు. తినటానికి తిండిలేక బలప నూరు నుంచి పులివెందులకు వలస పోయిన నీ కుటుంబ చరిత్ర కడప జిల్లా ప్రజలకు తెలియంది కాదన్నారు. నీ తాత రాజారెడ్డిని పులివెందుల నడిరోడ్డులో ఎందుకు హత్య చేశారో, నీ తండ్రి రాజశేఖరరెడ్డిపై హైదరాబాద్ సచివాలయంలో కాల్పులు ఎందుకు జరిగాయో సమాధానం చెప్పాలని జగన్‌ను కనపర్తి డిమాండ్ చేశారు. వైఎస్ కుటుంబ రక్త చరిత్ర దేశ ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అడకా శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

భావితరాల కోసం ఓటు వేయండి

● డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

● కూటమి పార్టీల శ్రేణులతో ఆత్మీయ సమావేశం



కొలకలూరులో ప్రసంగిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్

తెనాలి రూరల్, మే1: కులాలు, మతాలు, వర్గాలు అంటూ ప్రజల్లో విభేదాలు పెట్టి అధికారంకోసం పోరుకులాడే వైసీపీ రాజకీయాలు మనకు వద్దని రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకోసం, భావితరాల కోసం పాటుపడే చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నరేంద్ర మోదీల కూటమికి ఓటు వేయాలని గుంటూరు పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

గురువారం మండలంలోని నందివెలుగులో ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులతో పెమ్మసాని చంద్రశేఖర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ ఈ ప్రాంతం వాడినేనని చెప్పుకొనే కిలారి రోశయ్య.. జగన్ మోహన్‌రెడ్డి మూడు రాజధానులంటే దానిని ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. రాజధాని అమరావతిగా అభివృద్ధి చెంది ఉంటే గుంటూరు ప్రాంతం ఇప్పటికే అనేక రంగాల్లో అగ్రగామిగా నిలిచేదన్నారు. కనీసం ఐదేళ్ళలో రోడ్లు కూడా వేయలేని అసమర్థపు ప్రభుత్వం వైసీపీ కాదా అని సూటిగా ప్రశ్నించారు. కిలారి రోశయ్యపై తనకు ఎటువంటి వ్యక్తిగత విభేదాలు లేవని కేవలం రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని జీర్ణించుకోలేకే మాట్లాడానన్నారు. కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టడం ద్వారా ప్రాంతాలు అభివృద్ధి చెందకపోగా ప్రజల్లో సోదరభావం పోయి విద్వేశాలు పెరుగుతాయన్నారు. వైసీపీ పాలనలో వర్గాల పోరు తప్ప ప్రజలకు రాష్ట్రానికి చేసే మంచి ఒక్కటైనా చేయలేకపోయారని విమర్శించారు. ఉమ్మడి పార్టీల ఆలోచన ఒక్కటే నన్నారు. అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి వెలుగులు నింపుకోవాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని, రైతుల ఇంట ధాన్యపు సిరులు నింపాలని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో సంతోషాలు నింపాలని అని అన్నారు. అదే విధంగా నైపుణ్య శిక్షణాతరగతుల ద్వారా యువతలో స్వశక్తితో బతకగలమనే నమ్మకాన్ని పెంచాలని, మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా వారితో చిన్నపరిశ్రమలు పెట్టించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికతో ముందుకు నడపాలని, పూరి గుడిసెల్లో ఉన్న పేదలకు మంచి ఇల్లు కట్టించి వారిలో సంతోషాన్ని చూడాలని ఇలా అన్ని రకాలుగా ప్రజలందరికీ ఉపయోగపడే పనులు చేయాలన్న లక్ష్యంతో ఎన్నికల భరిలో మీ ముందుకు వచ్చామన్నారు. తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్ ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి మీ అభిమానం పొందారన్నారు. ఈ ఎన్నికల్లో ఆయనను తిరిగి గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. ఎంపీ అభ్యర్థిగా ఉన్న తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. నందివెలుగులో ఉన్న హైస్కూల్ నిర్మాణపనులు, డొంకరోడ్లు వంటివాటిని అధికారంలోకి వచ్చిన తరువాత బడ్జెట్‌ను బట్టి ఆరునెలలు లేదా సంవత్సరంలో పనులు ప్రారంభించేలా చూస్తామన్నారు. ప్రజలందరూ ఈ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుని భావితరాల భవిష్యత్తును కాపాడాలని పెమ్మసాని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

కిలారిని మించిన మాఫియా డాన్ మురళి

● సత్తెనపల్లిలో జనసైనికులపై వేధింపులు

● అంబటి రాంబాబు షాడో ఎమ్మెల్యేగా మురళీ..

● పొన్నూరు కూటమి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ధ్వజం

పొన్నూరుటౌన్,మే2: ఎమ్మెల్యే కిలారిని మించిన మైనింగ్ మాఫియా డాన్ అంబటి మురళీకృష్ణ అని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ధ్వజమెత్తారు. గురువారం చింతలపూడి డీవీసీ కల్యాణమండపంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. సత్తెనపల్లిలో అంబటి మురళీ చేసిన అరాచకాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సత్తెనపల్లిలో అంబటి రాంబాబు షాడో ఎమ్మెల్యేగా మురళీ వ్యవహరించారని దుయ్యబట్టారు. ఆయన కన్నుపడిన గుట్టలు, కొండలు కనుమరుగైపోయాయని అన్నారు. నకరికల్లు మండలం, త్రిపురాపురం, గుండ్లపల్లి కొండలను ఇష్టారాజ్యంగా తవ్వి ఎర్రమట్టి గ్రావెల్‌ను దోచుకున్నారని ఆరోపించారు. పొన్నూరు నియోజకవర్గంలో చేబ్రోలు మండలంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఏస్థాయిలో గ్రావెల్ మాఫియాను నడిపించాడో సత్తెనపల్లిలో అంబటి మురళీ అంతకు మించి మాఫియాను నడిపారన్నారు. పొన్నూరు వచ్చి జనసైనికులను ఉద్ధరించినట్లు మాట్లాడుతున్న మురళీ సత్తెనపల్లిలో ఉన్న మూడేళ్ల కాలంలో జనసైనికులపై చేసిన దాడులు అరాచకాలు అడ్డుఅదుపు లేవన్నారు. అలాగే ఒక ప్రముఖ మీడియాలో కుటుంబాలను అంబటి కూల్చి కాపురాలను విచ్ఛిన్నం చేసిన కథనం సంచలనంగా మారిందన్నారు. అంబటి మురళీకృష్ణ సత్తెనపల్లి నుంచి ఎందుకు బయటకు వచ్చాడో చెప్పే దమ్ము ధైర్యం ఉందా అని నిలదీశారు. మురళీలోలుడు అయితే చాలు, మురళీని ప్రసన్నం చేసుకుంటే చాలు ఏమైనా చేయవచ్చు అంటూ వచ్చిన కథనాలు అనేకం ఉన్నాయని గుర్తుచేశారు. అధికారం ఉపయోగించి ఇంటర్నెట్‌లో కథనాలు తొలగించిన చరిత్రను మార్చలేరన్నారు. ఈ అంబటి మురళీ నిజస్వరూపాన్ని గుర్తించి పొన్నూరు ప్రజలు కూటమి అభ్యర్థులను గెలిపించాలని నరేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏషియన్ పోటీలకు ముగ్గురు లిఫ్టర్లు

మంగళగిరి సిటీ, మే 2: హాంకాంగ్‌లో ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు జరిగే ఏషియన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్, ఏషియన్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనే భారత జట్టుకు గుంటూరు జిల్లా మంగళగిరి ఫిట్ జోన్‌లో శిక్షణ పొందుతున్న ముగ్గురు లిఫ్టర్లు ఎంపికైనట్టు పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయభాస్కరరావు, షేక్ సంధాని తెలిపారు. తెనాలికి చెందిన షేక్ షబీనా ఏషియన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో 84 కిలోల జూనియర్స్ విభాగానికి, ఏషియన్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మంగళగిరికి చెందిన పి.భరత్ కుమార్ (కృష్ణా యూనివర్సిటీ) 59 కిలోల విభాగానికి, మంగళగిరికి చెందిన షేక్ ఆసియా (వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం) 69 కిలోల విభాగంలో పోటీ పడేందుకు ఎంపికయ్యారని చెప్పారు. భరత్‌కు విజయవాడ కేబీఎన్ కళాశాల, షబీనాకు తాడేపల్లి నులకపేటకు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థలు ఆర్థిక సహకారం అందించారని పేర్కొన్నారు. ఎంపికైన పవర్ లిఫ్టర్లను పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

రైతు రుణమాఫీ బకాయిలు జమ చేస్తాం


● చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు

● సంక్షేమ కార్యక్రమాలు ఏ ఒక్కటి ఆగవు : లావు రత్తయ్య



తుర్లపాడులో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ప్రత్తిపాటి

యడ్లపాడు, మే 2 : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన రెండు విడతల రైతు రుణమాఫీ బకాయిలు మొత్తాన్ని ఆయా రైతుల ఖాతాల్లో జమచేస్తామని, ఈ విషయంలో పార్టీ అధినేత స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం రాత్రి యడ్లపాడు మండలంలోని సందెపూడి, తుర్లపాడు, గణేశునివారిపాలెం గ్రామాలలో సినీ నటుడు శివాజీ, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్యలతో కలసి ప్రత్తిపాటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారానికి వచ్చిన నాయకులకు మహిళలు, రైతులు, యువకులు, పార్టీ అభిమానుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ప్రచార రథంపై రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో చూశాక వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయన్నారు. 50 ఏళ్ళు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రూ.4వేలు పింఛన్, ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమందికి ఏడాదికి రూ.15వేలు హామీ ఎంతో సాహసోపేతమైనవిగా అభివర్ణించారు. ఆడబిడ్డలకు ఉచితంగా బస్సు సౌకర్యంతో పాటు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించి తీరతామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చేంత వరకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి, అన్నదాతలకు ఏడాదికి రూ.20వేలు ఆర్థికసాయం అందిస్తామన్నారు. లావు రత్తయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు ఒక్కటి కూడా ఆగవని, ఇంకా మెరుగ్గా ఉంటాయని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే పిల్లలకు మంచి చదువులు చదివించేందుకు వీలవుతుందన్నారు. రైతుల భూములు, పత్రాలు వారి స్వాధీన హక్కుభుక్తంలో ఉండాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. సినీ నటుడు శివాజీ మాట్లాడుతూ బీసీ మహిళను అని చెప్పుకుంటూ మా బీసీలను విడదల రజిని వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. ఎంతో నమ్మకంతో గెలిపిస్తే చరిత్రలో మర్చిపోలేని విధంగా మా బీసీలకు అన్యాయం చేసిందన్నారు. బీసీలపైనే అక్రమ కేసులు పెట్టించిందని, నమ్మక ద్రోహానికి రజిని కేరాఫ్ అన్నారు. గత ఐదేళ్ళలో రజిని చేసిన అక్రమాలపై పెద్దఎత్తున ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి జయరామిరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



రెంటచింతలలో ఎండ.. చురచుర

● 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

రెంటచింతల, మే 2: సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. రోహిణికి ముందే రోళ్లు పగిలే ఎండలు కాస్తున్నాయి. రెంటచింతలలో గురువారం అత్యధిక పగటి ఉష్ణోగ్రత 47 డిగ్రీలుగా నమోదైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రెంటచింతల అత్యధిక ఉష్ణోగ్రతకు పేరుగాంచిన ప్రాంతం. ఇక్కడ ఎక్కువగా వందలాది ఎకరాల్లో నాపరాయి క్వారీలుండడమే వేడికి కారణం. వృద్ధులు, చిన్నపిల్లలు, వ్యాధిగ్రస్తులు, వేడిని భరించలేక అవస్థ పడుతున్నారు. రాత్రి 9 గంటలైనా వేడి గాలులు వీస్తూనే ఉన్నాయి. ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురవడం వలన ఎండలు ఎక్కువగా ఉంటున్నాయి.



మద్యంతో పట్టుబడిన వైసీపీ సర్పంచ్ రామారావుతో సెబ్ అధికారులు

మద్యం తరలిస్తూ

పట్టుబడ్డ వైసీపీ సర్పంచ్

●ఆకస్మిక తనిఖీతో బార్ సీజ్, కేసు నమోదు

● 1056 మద్యం బాటిల్స్ స్వాధీనం

పిడుగురాళ్ల, మే2: అక్రమంగా మద్యం తరలిస్తున్న వైసీపీ సర్పంచ్‌ని పల్నాడు జిల్లా ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు గురువారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు. కొండమోడు వద్ద గల పల్నాడు బార్ అండ్ రెస్టారెంట్ నుంచి 1056 మద్యం బాటిల్స్‌ను పిడుగురాళ్ల మండలం వీరాపురం గ్రామ వైసీపీ సర్పంచ్ సుంకర విజయరామారావుకు చెందిన వాహనంలో మరో వ్యక్తితో కలిసి వాహనంలో లోడ్ చేస్తుండగా ఫ్లైయింగ్ స్క్వాడ్, పల్నాడు జిల్లా ఎన్నికల అధికారి, ట్రైనీ ఐపీఎస్ కల్పశ్రీ సిబ్బందితో దాడి చేసి మద్యం సీసాలు, వైసీపీ ప్రచార కరపత్రాలు కలిగివున్న వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.2 లక్షల వరకు వుంటుందని కల్పశ్రీ తెలిపారు. పల్నాడు బార్ అండ్ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు తెలిపారు. సర్పంచ్ విజయరామారావు, కేశానుపల్లి గ్రామస్థుడు గణేష్‌బాబుపై కేసు నమోదు చేసినట్లు సెబ్‌సీఐ సూర్యనారాయణ తెలిపారు.



టీడీపీలో చేరిన వైసీపీ జడ్పీటీసీ శిరిగిరి గోపాళరావుతో కన్నా

సైకిలెక్కిన వైసీపీ జడ్పీటీసీ శిరిగిరి

ముప్పాళ్ళ మే 2: వైసీపీ జడ్పీటీసీ శిరిగిరి చంద్రకళ మరిది శిరిగిరి గోపాళరావు గురువారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. సత్తెనపల్లి కన్నా కార్యాలయంలో శిరిగిరి గోపాళరావుకు కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు గెలుపునకు కృషిచేస్తానని గోపాళరావ అన్నారు. శిరిగిరి గోపాళరావుకు సన్నిహితులు, అనుచరులు, ప్రజాప్రతినిధులు త్వరలో టీడీపీలో చేరనున్నట్లు సమాచారం.

వైసీపీకి అమరావతి ఎంపీపీ రాజీనామా

అమరావతి, మే2: రాష్ట్ర పంచాయితీరాజ్ వింగ్ మాజీ అధ్యక్షుడు, అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు తన అనుచరులతో కలసి వైసీపీకి గుడ్‌బై చెప్పారు. బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన హనుమంతరావు తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షులు జగన్మోహనరెడ్డికి పంపిస్తున్నట్లు తెలిపారు. గురువారం హనుమంతరావు ఇంటి వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎంఎల్‌ఏ నంబూరు శంకరరావు 18నెలలుగా తన ఎదుగుదలను ఓర్చుకోలేక అణచివేత ధోరణి వ్యవహరించారని పార్టీ కార్యాక్రమాలకు పిలవకుండా అవమాన పర్చారన్నారు. ఈవిషయమై పార్టీ నాయకత్వానికి తెలిపినా పట్టించుకోలేదని అన్నారు. అనిల్‌యాదవ్ కూడా ఎమ్మెల్యే మాటలు విని తనపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. రానున్న ఎన్నికల్లో శంకరరావు, అనిల్‌కుమార్ యాదవ్‌ను ఓడించే విధంగా పల్నాడు జిల్లా పరిధిలో పనిచేస్తానని అన్నారు.

11 నుంచి జూన్ 9 వరకు

మిర్చియార్డుకు వేసవి సెలవులు

గుంటూరు, మే 2 (ఆంధ్రజ్యోతి): గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (మిర్చియార్డు)కు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ వేసవి సెలవుదినాలను ప్రకటించింది. ఎండల తీవ్రత పెరగడంతో మిర్చియార్డులో పనులుచేయడం కార్మికులకు కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో వివిధ యూనియన్ల విజ్ఞప్తి మేరకు ప్రతీ సంవత్సరం వలే ఈ నెల 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు వేసవి సెలవుదినాలను మార్కెటింగ్ జేడీ కాకుమాను శ్రీనివాసరావు ప్రకటించారు. దీని దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఈ నెల 10వ తేదీ రాత్రి వరకే యార్డుకు సరుకు విక్రయానికి తెచ్చుకోవాలన్నారు. సెలవుదినాల అనంతరం జూన్ 10న యార్డు పునఃప్రారంభమౌతుందన్నారు. దీని దృష్ట్యా జూన్ 9వ తేదీ రాత్రి నుంచి యార్డులోకి సరుకు అనుమతిస్తామన్నారు. మిర్చి లావాదేవీలకు మాత్రమే సెలవులని, యార్డులో అధికారిక కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతాయన్నారు.

రాజధాని లేకుండా రాష్ట్ర ప్రగతి ఎలా జగన్ ?

● 1598వ రోజుకు రైతుల ఆందోళనలు



వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే 2: రాజధాని లేకుండా రాష్ట్రాభివృద్ధిని ఎలా సాధిస్తావు జగన్‌రెడ్డి అని అమరావతి రాజధానికి భూములు త్యాగం చేసిన రైతులు ప్రశ్నించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుండి చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు గురువారం నాటికి 1598వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా రైతు ధర్నాశిబిరాల నుండి పలువురు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రగతికి కేంద్ర బిందువైన రాజధాని అమరావతిని విచ్ఛిన్నం చేసిన వైసీపీని ఓడించి జగన్‌కు బుద్ధిచెప్పాలని ప్రజలను కోరారు. అదే సందర్భంలో విజనరీ లీడర్ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజల కలలు సాకారమవుతాయని అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలందరిపై ఉందన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని గ్రామాల్లో నిరసనలు కొనసాగాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	142, 151,162
చికెన్ విత్ స్కిన్	274.00
చికెన్ స్కిన్ లెస్	284.00

నగదు, జెండాలు సీజ్

గుంటూరు(తూర్పు), మే 2: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్‌లు జిల్లాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా తాడికొండ నియోజకవర్గంలో రూ.2,23,660 నగదు, గుంటూరు తూర్పులో రూ.60,500 విలువైన 12వేల జెండాలు,టవల్స్ సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో మే 2వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.2,75,43,087 విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేసినట్టు పేర్కొన్నారు.



ఎన్నికల ప్రచారంలో జూలకంటి బ్రహ్మారెడ్డి

ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రం సర్వనాశనం

● ఎన్నికల ప్రచారంలో మాచర్ల కూటమి అభ్యర్థి జూలకంటి బహ్మారెడ్డి

దుర్గి, మే 2: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ నెత్తిన చేయి పెట్టి ఊరూరు తిరిగాడని, తండ్రి వైఎస్ఆర్‌లా పాలిస్తాడని ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నెహ్రూనగర్ తండాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు నెహ్రూనగర్‌తండాకు ఆయన వచ్చి పలు హామీలు ఇవ్వడంతో పాటు గ్రామాభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. పల్లెల్లో తాగునీరు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రామకృష్ణారెడ్డి కనీసం తాగునీరు కూడా అందించలేకపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల అసెంబ్లీ అభ్యర్థి అయిన తనకు ఓటు వేసి గెలిపించిన వెంటనే వరికపూడిశెల ప్రాజెక్ట్ పనులను చేపట్టి పూర్తిచేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీటిని అందిస్తామని హామీనిచ్చారు. అనంతరం కోలగుట్లలో బీసీ వర్గీయులు 10 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి బ్రహ్మారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి, మండల అధ్యక్షుడు తోటకూర శ్రీను, టీడీపీ మండల అధ్యక్షుడు జానకి రామయ్య, లింగా పుల్లయ్య, యేచూరి సాయిశంకర్, దొండపాటి చెన్నయ్య, లింగా రమేష్, గర్నీడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక ..

మాచర్ల టౌన్: మండలంలోని తాళ్లపల్లికి చెందిన యాదవ సామాజికవర్గ 10 వైసీపీ కుటుంబాలు గురువారం ఆ పార్టీని వీడి టీడీపీలో చేరాయి. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని తన నివాసంలో కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి వీరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పొదిల సైదులు, జింకల వెంకటేశ్వర్లు, యంగ్ర వెంకటేశ్వర్లు, బుచ్చమ్మ, వీరాస్వామి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, చవకాల వెంకటేశ్వర్లు, భాస్కర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

వెల్దుర్తి: జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి గురువారం మండలంలోని శిరిగిరిపాడు ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను వివరించారు. గ్రామస్తుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు సైకిల్ గుర్తుపై ఓటు వేసి బ్రహ్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



కేశానుపల్లి గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు

వైసీపీకి ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే..

● టీడీపీ నరసరావుపేట పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ జంగా

దాచేపల్లి, మే 2: రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు ఓట్లేస్తే కష్టాలను కొని తెచ్చుకున్నట్లేనని టీడీపీ నరసరావుపేట పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ప్రజలను హెచ్చరించారు. గురువారం దాచేపల్లి మండలంలో ఆయన పర్యటించారు. తొలుత పొందుగల, రామాపురం, శ్రీనివాసపురం, శ్రీనగర్, గామాలపాడు, ఇరికేపల్లి, నడికూడి, తక్కెళ్లపాడు, కేశానుపల్లి, మాదినపాడు, సారంగపల్లి అగ్రహారం, కొత్తూరు, తంగెడ, ముత్యాలంపాడు గ్రామాలలో పర్యటించి గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంగా మాట్లాడుతూ.. గురజాల నియోజకవర్గంలో అహంకార పూరితమైన దొరల పాలనను తరిమికొట్టాలని, ప్రజల మధ్య వుంటూ ప్రజలతో మమేకమైన కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావును గెలిపించాలని కోరారు. ఈ క్యాష్ మహేష్‌రెడ్డికి అక్రమార్జనపై ఉన్న శ్రద్ధ ప్రజలపై చూపకపోవడం శోచనీయమన్నారు. రానున్న ఎన్నికలోక్ల ఎమ్మెల్యేగా యరపతినేని శ్రీనివాసరావు, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. కార్యక్రమాలలో బెల్లంకొండ భద్రి, అంబటి నవకుమార్, మునగా నిమ్మయ్య, భూషణం చెన్నయ్య, కౌన్సిలర్ షరీఫ్, మందా బెంజిమెన్, గద్దల వేదమణి, తదితరులు పాల్గొన్నారు.



రెంటచింతల యూనియన్ బ్యాంక్ వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధులు

బాధని 'పింఛనే'

● ఎర్రటి ఎండలో వృద్ధుల నిరీక్షణ..
● ఖాతాల్లో నగదు జమకాని వైనం

రెంటచింతల,మే 2 : సామాజిక భద్రతా పింఛన్లను బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో లబ్ధిదారులకు బ్యాంకు కష్టాలు వచ్చి పడ్డాయి. గురువారం మళ్లీ రెంటచింతల యూనియక్ బ్యాంకు వద్దకు వచ్చి ఫించన్ నగదుకోసం ఎర్రటి ఎండలో నిరీక్షించారు. చివరికి 'ఖాతాల్లో డబ్బులు పడలేదు' అని బ్యాంకు అధికారులు చెప్పడంతో వెనుదిరిగారు.

కారంపూడి : పింఛన్ నగదు కోసం గురువారం ఉదయానికే వృద్ధులు చేరుకున్నారు. కొందరికి ఆధార్ కార్డు లింక్ కాలేదని, విత్‌డ్రా చేయడం కుదరదని బ్యాంకు సిబ్బంది తెలపడంతో దిక్కుతోచని స్థితిలో వృద్ధులు నిలబడిపోయారు. అయితే మమ్మల్ని ఎందుకు పిలిచారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజుపాలెం: పెన్షన్‌దారులకు నేరుగా పింఛన్ ఇవ్వకపోవటంతో ఎర్రటి ఎండలో వారు బ్యాంక్‌ల చుట్టూ తిరుగుతున్నారు. ఆ సమయంలో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజుపాలెం సమీప గ్రామాల్లోని పింఛన్‌దారులంతా మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ వద్దకు రావాలి. ఆ క్రమంలో వారు అనేక వ్యయ, ప్రయాసాలకు ఓర్చి బ్యాంకు వద్దకు చేరుకోవాల్సి వస్తుంది.

ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దుచేస్తాం

● ఎన్నికల ప్రచారంలో యరపతినేని

పిడుగురాళ్ల,మే2: రాష్ట్రంలో టీడీపీకూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దుచేస్తామని గురజాల నియోజకవర్గ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన జానపాడు పరిధిలోని ఆక్స్‌ఫర్డ్ ప్రాంతంలో, కరాలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌తో ప్రజలకు ముప్పుతిప్పలేనని, అలాంటి జీవోలను రేపు అధికారంలోకి వచ్చాక రద్దుచేసి ఎవరి ఆస్తిపత్రాలు వారివద్దనే ఉండేలా చూస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో అన్నివర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ నేతలకు రెండవ ఛాన్స్ ఇచ్చే అవకాశం మీరివ్వకూడదని, పొరపాటుపడితే మీ ఇల్లు, పొలాలు, ఆస్తులను సైతం వైసీపీ నేతలు ఆక్రమిస్తారని హెచ్చరించారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏడాదికి రూ.20వేలు అన్నదాత పథకం ద్వారా అందజేస్తామని, వృద్ధులకు రూ.4వేల పింఛన్‌ను ఇంటివద్దకే వచ్చి ఇచ్చేలా చంద్రబాబు ప్రకటించడం జరిగిందన్నారు. బీసీలకు రక్షణ చట్టం, 50 ఏళ్లు నిండిన వారికి పింఛన్, చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనంతో రూ.15 వేలు, మైనారిటీలకు దుల్హన్ పథకం, 4 శాతం రిజర్వేషన్ అమలు చేయడం చంద్రబాబు ధ్యేయమన్నారు. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకునే దిశగా ఉచిత ఇసుక పాలసీని అమలుచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలలో డాక్టర్ నాగమల్లికార్జునరావు, జంగా వెంకట కోటయ్య, వెంకటేశ్వర్లు, కొమ్మినేని రామచంద్రరావు, దియ్యా శ్రీను, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, జనసేన నేతలు కామిశెట్టి రమేష్, బీజేపీ నేతలు డాక్టర్ వెంకయ్య, కాశి, తదితరులు పాల్గొన్నారు.



పెదగార్లపాడు ఎన్నికల ప్రచారంలో యరపతినేని



పెదగార్లపాడు ఎన్నికల ప్రచారానికి భారీ సంఖ్యలో హాజరైన మహిళలు

యరపతినేని సమక్షంలో చేరికలు ..

పందిటివారిపాలెం గ్రామంలోని రెడ్డి సామాజికవర్గానికి చెందిన గుర్రం చినకోటిరెడ్డి, రామిరెడ్డి, పుల్లారెడ్డి, లింగారెడ్డి, నందిపాటి కోటిరెడ్డితో పాటు మరికొన్ని కుటుంబాలు గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే కొమ్మినేని రామచంద్రరావు, దియ్యా శ్రీను, విప్పర్ల నరసింహారావు ఆధ్వర్యంలో పట్టణంలోని 11వ వార్డుకు చెందిన 40 ఎస్సీ కుటుంబాలు, గురజాల పట్టణంలోని 12వ వార్డుకు చెందిన 20 ఎస్సీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. అదేవిధంగా జూలకల్లులో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు కొన్ని వైసీపీని వీడి టీడీపీలో చేరాయి.

దాచేపల్లి: దాచేపల్లి మండలంలోని పెదగార్లపాడు గ్రామంలో గురువారం యరపతినేని పర్యటించారు. రథం సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో పెదగార్లపాడులో అభివృద్ధితో పాటు అర్హత కలిగినవారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాగే ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతల దురాగతాలను ఎండగట్టారు. కూటమి నేతలు పలువురు పాల్గొన్నారు.

మోసకారి జగన్‌ను గద్దె దించుదాం

● పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్

బెల్లంకొండ, మే 2 : ఒక్కఛాన్స్ అంటూ అలివిగాని హామీలిచ్చి, ప్రజలను మోసంచేసి అధికారం చేపట్టిన సీఎం జగన్‌రెడ్డిని గద్దె దించేందుకు ప్రజలంతా సిద్ధంగావున్నారని పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌అన్నారు. గురువారం బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. ఈ దఫా జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో బ్రిటీషుపాలన పరిస్థితులు తలెత్తుతాయన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే చంద్రాజుపాలెం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తానని తెలిపారు. పులిచింతల బ్యాక్ వాటర్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేసి బెల్లంకొండ మండలాన్ని సస్యశ్యామలంగా మార్చేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్ షరీఫ్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మండల బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు, ఓర్చు రాంబాబు, ఓర్చు ఆనంద్, శివ, బిక్షం, లక్ష్మయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



చంద్రాజుపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న భాష్యం ప్రవీణ్

భాష్యం ప్రవీణ్ సమక్షంలో ముమ్మరంగా చేరికలు

బెల్లంకొండ మండలం న్యూ చిట్యాల ఆర్అండ్ఆర్ సెంటర్‌కు చెందిన వైసీపీ ఎంపీటీసీ భూక్యా శ్రావణి, నరసింహా నాయక్ వీరితో పాటు 70 కుటుంబాలు నరసరావుపేట ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణ దేవరాయలు, పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బాష్యం ప్రవీణ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

అచ్చంపేట: అచ్చంపేట మండల కేంద్రంలోని సుమారు 125 కుటుంబాలు గురువారం వైసీపీని వీడి బాష్యం ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరాయి వీరందరికీ బాష్యం ప్రవీణ్ టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే అచ్చంపేట మాజీ ఉపసర్పంచ్ బత్తుల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 35, అచ్చంపేటలోని టీడీపీ కార్యాలయంలో నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు చల్లా అనూపకళ ఆధ్వర్యంలో 35, కోగంటివారిపాలెంలో 8, నిండుజర్లకు చెందిన10, అచ్చంపేట ఎస్సీ కాలనీకి చెందిన 4, తూర్పు బజారుకు చెందిన 22 ముస్లిం కుటుంబాలు, అంబడిపూడి గ్రామానికి చెందిన 4, అచ్చంపేటలోని వాగు ఒడ్డు ఏరియాకు చెందిన 10 కాపు కుటుంబాలు టీడీపీలో చేరాయి.



వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మాజీ ఉప సర్పంచ్ కోటేశ్వరరావు తదితరులు

ఎన్నికలు ప్రత్యక్ష ప్రసారం

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ వెల్లడి

మాచర్ల రూరల్, మే 2: ఈనెల 13న మాచర్ల నియోజకవర్గంలో జరగనున్న ఎన్నికలు ప్రత్యక్ష ప్రసారం (వెబ్‌కాస్టింగ్) జరగనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ అన్నారు. పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలింగ్‌లో ఎవరైనా రెండోసారి ఓటు వేస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈనెల 5, 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరుగుతుందన్నారు. 5వ తేదీన ఉపాధ్యాయులు, 6వ తేదీన పోలీసు శాఖ, 7వ తేదీన డ్రైవర్లు, కెమెరామెన్లు ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సీఆర్‌పీఎఫ్ బలగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

టీడీపీ నేత అదృశ్యంపై ఫిర్యాదు

కారంపూడి, మే 2: మండలంలోని చింతపల్లికి చెందిన టీడీపీ నేత ఉన్నం రామారావు మూడు రోజులుగా కనపడకపోవడంతో బంధువులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం రోజు కొందరితో మోటారు బైకు ఎక్కి గుత్తికొండ బిలం వద్దకు వెళ్లారని సమాచారం అందడంతో గురువారం పోలీసులతో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లి విచారణ చేశారు. రామారావుకు ఎటువంటి ఆర్థిక సమస్యలు లేకపోవడంతో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. రామారావు ఆచూకి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్‌కు గానీ, గ్రామ పెద్దలకు గానీ తెలపాలని పోలీసులు కోరారు.



ఎన్నికల ప్రచారంలో మేఘన, నాగమణి

కూటమితోనే మహిళలకు రక్షణ

● ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల సతీమణులు మేఘన, నాగమణి

గురజాలటౌన్, మే 2: రానున్న ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తీసుకొస్తేనే మహిళలకు రక్షణ ఉంటుందని కూటమి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సతీమణి మేఘన, గురజాల అసెంబ్లీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సతీమణి నాగమణి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని చర్లగుడిపాడులో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు.



వెన్నాదేవి గ్రామంలో కన్నా లక్ష్మీనారాయణ, లావు మేఘన ప్రచారం

ప్రజల ఆస్తుల కబ్జాకు యత్నం

● సత్తెనపల్లి కూటమి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి రూరల్, మే 2: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో లక్షలాది ఎకరాల ప్రజల భూములు, ఆస్తులను వైసీపీ ప్రభుత్వం కబ్జా చేస్తుందని కూటమి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. మండలంలోని పాకాలపాడు గ్రామంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వజనుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి మేనిఫెస్టో ఉందని, సూపర్ - 6 పథకాలతో రాష్ట్ర ప్రజల జీవిత చిత్రమే మారి పోతుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న అన్ని రకాల సమస్యలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కన్నా అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి కూటమి మేనిఫెస్టోను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: మండలంలోని కంకణాలపల్లి పంచాయతీ పరిధిలోని వెన్నాదేవి, వావిలాలనగర్ ప్రాంతాల్లో కన్నాలక్ష్మీనారాయణతో పాటు నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు సతీమణి లావు మేఘన, టీడీపీ నేత బొర్రా వెంకట అప్పారావులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. సూపర్ - 6 పథకాల ద్వారా కలిగే మేలును తెలియ జేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆళ్ళ అమరేశ్వరరావు, టీడీపీ నాయకులు పచ్చ సుధీర్, ముండ్ర శ్రీనివాసరావు,



సమావేశంలో మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు

అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్ ..

● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

క్రోసూరు, మే 2 : రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి తీరుతామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. గురువారం రాత్రి క్రోసూరులో జరిగిన బీసీల ఆత్మీయ సమవేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు తోక వెంకటరావు అధ్యక్షత వహించారు. యనమల మాట్లాడుతూ..టీడీపీ ప్రభుత్వంలోనే బీసీల సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. బీసీలు వైసీపీ ప్రలోభాలకు లొంగకుండా టీడీపీకి ఓటు వేయాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీ కృష్ణ దేవరాయలకు, ఎమ్మెల్యేగా బాష్యం ప్రవీణ్‌కు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య, సంగం డెయిరీ మాజీ చైర్మన్ కిలారీ రాజన్ బాబు, మద్దిరాల గంగాధర్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దుద్దుల యోహాన్ తదితరులు ఉన్నారు. అనంతరం టీడీపీ నాయకులు యనమల రామకృష్ణుడును ఘనంగా సత్కరించారు.



రాజుపాలెం టీడీపీ కార్యాలయంలో కోడెల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

డాక్టర్ కోడెల శివప్రసాద్‌కు ఘన నివాళి

● పలు ప్రాంతాల్లో కోడెల జయంతి కార్యక్రమాలు

రాజుపాలెం,మే2: మండలంలోని పలు గ్రామాలలో నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుపాలెం గ్రామంలోని టీడీపీ కార్యాలయంలో డాక్టర్ కోడెల చిత్రపటానికి టీడీపీ నేతలు ఘన నివాళులర్పించారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు కేక్‌ను కట్‌చేసి పలువురికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత డాక్టర్ కోడెల అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గుత్తా వెంకట్రావు, నర్రా బాబురావు, మాజీ సర్పంచ్‌లు సఖినాల వలిరాజు, వాసా వెంకటేశ్వర్లు, జెట్టి కోటేశ్వరరావు, పార్లమెంటు కార్యదర్శి అంకాళ్ల ప్రభుదాసు పాల్గొన్నారు.

నకరికల్లు: నకరికల్లులోని టీడీపీ కార్యాలయంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, తిరుమలశెట్టి వెంకటరావు, హుస్సేన్‌బీ, మౌలాబీ తదితరులు పాల్గొన్నారు.

భాష్యం ప్రవీణ్ 'గుడ్‌మార్నింగ్ బెల్లంకొండ..'



హోటల్‌లో దోశ వేస్తూ..



ప్రజలకు టీ ఇస్తూ ..



మటన్ కొడుతూ..

బెల్లంకొండ, మే 2: పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ గురువారం 'గుడ్‌మార్నింగ్ బెల్లంకొండ' కార్యక్రమం నిర్వహించారు. బెల్లంకొండ మండల కేంద్రంలోని మెయిన్ సెంటరకు భాష్యం ప్రవీణ్ రాగానే ఆయనకు టీడీపీ రాష్ట్ర నేత పీఎస్‌కే మస్తాన్ షరీఫ్, మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన హోటళ్లు, బార్బర్ షాపులు, మాంసం, చేతివృత్తి దాకాణాలకు వెళ్లి అక్కడి వృత్తిదారులతో కలతో కలగలసి పోయారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వృత్తులను స్వయంగా చేపట్టిన సందర్భంలో ప్రవీణ్ వారితో మాట్లాడుతూ... సైకిల్ గుర్తుపై ఓటువేసి తనను, లావు శ్రీకృష్ణదేవరాయలుని గెలిపించాలని కోరారు. కూటమి అధికారంలోకి రాగానే స్థానిక సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సముద్రం, బీసీ సంఘ మండల అధ్యక్షుడు గుంజా గంగారావు, కోర్ కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి, గుడిసె కొండయ్య, బెల్లంకొండ వైస్ సర్పంచ్ సుభానీ, కిచ్చారెడ్డి, ఓర్చు ఆనంద్, రామకృష్ణ, గురవయ్య, మేళం శ్రీరామ్మూర్తి, ఆకుల జగన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బార్బర్ షాపులో కటింగ్ చేస్తూ..



కుండలు పంపిణీ చేస్తూ..

4న రేపల్లెకు పవన్ కల్యాణ్

రేపల్లె, మే 2: జనసేన అధినేత కొణిదల పవన్‌కల్యాణ్ 4వతేదీ మధ్యాహ్నం 12గంటలకు రేపల్లె రానున్నారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉప్పూడి రోడ్డులోని హెలిప్యాడ్ వద్ద దిగి ర్యాలీగా లక్ష్మీటాకీస్ రోడ్డులోని నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్‌కు చేరుకుని సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించనున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని జనసేన, టీడీపీ, బీజేపీ, నాయకులు, కాకర్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని అనగాని కోరారు.

ప్రచారం.. ముమ్మరం

కీలకమైన నామినేషన్ల ఘట్టంతోపాటు ఉపసంహరణల పర్వం కూడా ముగిసి బరిలో ఉండే అభ్యర్థులపై స్పష్టత కూడా రావడంతో ఇక అభ్యర్థులు ప్రచారంపై పూర్తి స్థాయిలో దృష్టిసారించారు. ముఖ్యంగా ప్రధాన రాజకీయ పార్టీల తరఫున బరిలోఉండే అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డి పోరాడుతున్నారు. ఇంకా తొమ్మిది రోజులు మాత్రమే సమయం ఉండడంతో మండుటెండను సైతం లెక్క చేయక ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి అభ్యర్థులు పోటీపడుతున్నారు.

- ఇక మిగిలింది తొమ్మిది రోజులే..
- మేనిఫెస్టో హామీలతో పాటు స్థానిక అంశాలపైనే ప్రధానపార్టీల దృష్టి
- ఐదేళ్లలో జరిగిన విధ్వంసంపైనే కూటమి ఫోకస్
- మండుటెండలో చెమటలు కక్కుతూ నేతల ప్రచార హోరు
- వార్డులవారీగా కూడికలు, తీసివేతలతో పరిశీలకుల బిజీ
- జిల్లాలకు ముఖ్యనేతల తాకిడి

బాపట్ల, మే 2 (ఆంధ్రజ్యోతి): టీడీపీ, వైసీపీ మేనిఫెస్టో ప్రకటించడంతో ప్రచారంలో వాటిని అస్త్రాలుగా చేసుకుని ముందుకువెళుతున్నారు. కూటమి మేనిఫెస్టో జనరంజకంగా ఉండడంతో అభ్యర్థులు ప్రచారంలో మరింత ఉత్సాహంతో అడుగులేస్తుండగా, వైసీపీ మాత్రం ఆ విషయంలో డీలా పడింది.వైసీపీ పాలనలోని ఐదేళ్లలో జరిగిన విధ్వంసంపైనే టీడీపీ నేతలు ప్రధానంగా ఫోకస్ పెట్టి ప్రచారాన్ని సాగిస్తున్నారు. మరోవైపు ట్రెండ్ కూటమి వైపు ఉందనే సంకేతాలు ఉండడంతో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు జోరందుకున్నాయి. వారిని ఆపడానికి వైసీపీ తంటాలు చెప్పనలవి కాకుండా ఉంది. మరోవైపు పగలు ప్రచారం, రాత్రివేళల్లో మంతనాలు, వార్డుల వారీగా రివ్యూలతో పార్టీ కార్యాలయాలు, నేతల ఇళ్ల జాతరను తలపిస్తున్నాయి. మధ్యమధ్యలో ప్రధానపార్టీల తరపున రాష్ట్రస్థాయి నేతలు వచ్చి వెళుతుండడంతో ఆయాపార్టీల శ్రేణుల్లో గెలుపు ధీమా మరింత పెరుగుతోంది.

కూటమి అధికారంలోకి వస్తే...

ఏళ్లుగా పరిష్కారం లభించని అనేక సమస్యలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గాడిన పెడతామనే హామీని నేతలు ఇస్తున్నారు. మొన్నటి వరకు పార్టీ అభ్యర్థి మాత్రమే ప్రచారం చేసేవారు. ఇప్పుడు సమయం దగ్గర పడుతుండడంతో కుటుంబసభ్యులతో పాటు పార్టీలోని ద్వితీయశ్రేణి నేతాగణానికి కూడా వార్డుల వారీ ప్రచార బాధ్యతలను అప్పగించారు. ప్రచారంలో ఇప్పటివరకు టచ్ చేయని ప్రాంతాలపై దృష్టిపెట్టడంతో పాటు, ప్రతికూలత ఉన్న ఏరియాల్లోనే ఇకమీదట ఎక్కువగా ప్రచారం చేయాలనే అంచనాకు నేతలు వచ్చారు. పార్టీ తరపున నియోజకవర్గాల్లో ఉన్న పరిశీలకుల సూచనలు, సలహాలు కూడా పాటిస్తూ అభ్యర్థులు ప్రచారంలో దూకుడు పెంచారు.

సోషల్ మీడియాపైనా దృష్టి...

ఇక ఉన్న సమయం తక్కువగా ఉండడంతో కోడ్ నిబంధనల మేరకు సోషల్ మీడియాలో ప్రచారంపై కూడా నేతలు దృష్టిసారించారు. వారి ఖాతాలను నిర్వహించడానికి ప్రత్యేకంగా ఓ టీంను ఏర్పాటు చేసుకున్న నేతలూ ఉన్నారు. సోషల్‌మీడియాలో ఎక్కువగా యువతను ఆకట్టుకునే అంశాలపై దృష్టిసారించారు. కూటమి మేనిఫెస్టోలో కీలకమయిన ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలతో పాటు నిరుద్యోగ భృతి వంటి వాటిపై కూటమి అభ్యర్థులు దృష్టిసారించారు. ఇవే కాకుండా చంద్రబాబుకు ఉన్న ఐటీ బ్రాండ్‌ను కూడా అభ్యర్థులు యువతను లక్ష్యంగా చేసుకుని గుర్తు చేస్తూ వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తూ ప్రచారం చేస్తున్నారు.

విధ్వంసం, అరాచకాలను గుర్తు చేస్తూ...

ఐదేళ్ల పాలనలో అధికారపార్టీ చేసిన విధ్వంసంతో పాటు అరాచకాలను గుర్తు చేస్తూ కూటమి అభ్యర్థులు ప్రచారం సాగిస్తుండగా అరకొరగా అమలు చేసిన సంక్షేమ పథకాలనే నమ్ముకుని వైసీపీ అభ్యర్థులు ఓటర్ల ముందుకువెళుతున్నారు. గతంలో సామాన్య జనంతో పాటు వ్యాపార వర్గాలను భయభ్రాంతులకు గురిచేసిన సందర్భాలను ప్రజల్లో మరోమారు చర్చకు పెడుతూ కూటమి అధికార ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తున్నారు.

ముఖ్యనేతల తాకిడి...

ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ జిల్లాలకు ప్రచారానికి వచ్చే రాష్ట్ర స్థాయి నేతల తాకిడి ఎక్కువైంది. ఇటీవలే సీఎం జగన్మోహనరెడ్డి గుంటూరు జిల్లా పొన్నూరులో పర్యటించగా, తెనాలిలో పవన్‌కల్యాణ్, గుంటూరు, చీరాలలో చంద్రబాబు ప్రజాగళం సభలు బుధవారం జరిగిన సంగతి తెలిసిందే. రేపు రేపల్లెలో కూటమి అభ్యర్థికి మద్దతుగా పవన్‌కల్యాణ్ పర్యటన కాగా 7న పొన్నూరులో పవన్ ప్రచారం చేయనున్నారని సమాచారం. సీఎం జగన్మోహనరెడ్డి ఈనెల 6 వతేదీని రేపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించనుండగా, వెంటనే చీరాలలో కూడా సీఎం జగన్ ప్రచారం చేయనున్నారని తెలుస్తోంది.



కూడికలు, తీసివేతలతో బిజీబిజీ...

అభ్యర్థులు ప్రచారంలో తలమునకలై ఉంటే పార్టీలు నియోజకవర్గాల వారీగా నియమించిన పరిశీలకులు వార్డుల వారీ బలాబలాలతో పాటు కూడికలు తీసివేతలతో బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రతి రోజూ ఆ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై అధిష్టానానికి నివేదిక ఇవ్వాల్సిన పరిశీలకులపై ఉండడంతో వారూ అభ్యర్థులతో సమానంగా పనిచేస్తూ వారి గెలుపు కోసం తెరవెనక వ్యూహాలు రచించే పనిలో నిమగ్నమయి ఉన్నారు.

రెండుపూటల ప్రచారం...

పోలింగ్‌తేదీ దగ్గర పడుతున్న కొద్దీ అభ్యర్థులు రెండు పూటల ప్రచారం చేస్తున్నారు. ఉదయం వేళ టిఫిన్ విత్ లీడర్ అంటూ అటు ప్రచారం ఇటు ప్రజలతో మమేకం అవుతున్నారు. ఎండ తీవ్రంగా ఉండడంతో ఉదయాన్నే ప్రచారం మొదలెట్టి పదకొండుగంటల సమయానికి ఓ దశ ముగించి మళ్లీ సాయంత్రం మొదలెట్టి పది గంటల వరకు తిరుగుతున్నారు. మరోవైపు ప్రచారంలో అవలంబించే వ్యూహాలను ఎప్పటికప్పుడు మార్చుకుంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు

ఐదేళ్లుగా.. మూలన

- వైసీపీ ప్రభుత్వం పట్టించుకోని దుర్గి మిర్చియార్డు
- టీడీపీ హయాంలోనే యార్డు నిర్మాణం
- ఎన్నికల హామీని మరిచిన ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్లటౌన్, మే2: దుర్గి మిర్చియార్డు.. పల్నాటి మిర్చి రైతాంగం ఎన్నో యేళ్లుగా ఎదురుచూస్తున్న కల.. దివంగత ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మిర్చి యార్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.. తరువాత జరిగిన పరిణామాలతో యార్డు పనులు ముందుకు సాగలేదు.. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం 20 ఎకరాల్లో మిర్చి యార్డును ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దింది.. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ఈ యార్డును అసలు పట్టించుకోలేదు.. 2019 ఎన్నికల సమయంలో దుర్గి మిర్చియార్డును అభివృద్ధి చేస్తామని చెప్పిన అప్పటి, ప్రస్తుత వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తమ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ గాలికి వదిలేశారు.

దుర్గి మండలం ఆత్మకూరు బోడు వద్ద మిర్చి యార్డును మేం అధికారంలోకి వస్తే వందెకరాల్లో విస్తరించి గుంటూరు మిర్చియార్డును తలదన్నేలా నిర్మిస్తామని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 2019 ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ ప్రజలకు హామీనిచ్చారు. టీడీపీ హయాంలో యార్డును 20 ఎకరాలకు కుదించి నిర్మాణాలు చేపట్టారని, మేం అధికారంలోకి వస్తే దుర్గి మిర్చియార్డును విస్తరించి కోల్డ్‌స్టోరేజీలు, ప్లాట్‌ఫాంలు, లావాదేవీలన్నీ ఇక్కడే నిర్వహిస్తామని, దీని ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని హామీ ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చి ఐదేళ్లు గడిచినా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. పైగా మిర్చి లావాదేవీలు జరగాల్సిన యార్డు ఆవరణలో ఇసుక వ్యాపారం నిర్వహించారు. పల్నాడు ప్రాంతంలో అత్యధికంగా పండించే పంటల్లో మిర్చి ప్రధానమైంది. ఇక్కడి నుంచి రైతులు తమ ఉత్పత్తులు సుదూరప్రాంతమైన గుంటూరు మిర్చియార్డుకు వెళ్లి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఆ భారం తగ్గించి దుర్గిలోనే యార్డు ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు చేసిన వారవుతామని కూడా పిన్నెల్లి చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక దాని ఊసే మరిచారు.

టీడీపీ హయాంలోనే మిర్చియార్డు నిర్మాణం

టీడీపీ హయాంలో మాచర్ల మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా ఉన్న యాగంటి మల్లికార్జున



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పుల్లారావు, యరపతినేని తదితరులు (ఫైల్)

రావు దుర్గి మిర్చియార్డు నిర్మాణం కోసం ఎనలేని కృషి చేశారు. 2016 డిసెంబరు 26వ తేదీన అప్పటి వ్యవసాయ శాఖా మంత్రి పత్తిపాటి పుల్లారావు యార్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆత్మకూరు బోడులో రూ.4 కోట్ల వ్యయంతో 20 ఎకరాల్లో దుర్గి మిర్చియార్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 2018 మార్చి నాటికి చుట్టూ ప్రహరీ, మధ్యలో ఆరు ఓపెన్ ప్లాట్‌ఫారంలు, భారీ గోదాము, పాలనా కార్యాలయం ఏర్పాటు చేశారు. తదనంతరం ఎన్నికల కోడ్ రావడంతో మిర్చి కొనుగోళ్లు, అమ్మకాలు జరగలేదు.

వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ...

అనంతరం 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. స్థానికంగా వైసీపీ తరుపున పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విజయం కూడా సాధించారు. అయితే దుర్గి మిర్చియార్డు అభివృద్ధిని మాత్రం గాలికి వదిలేశారు. టీడీపీ హయాంలో జరిగిన నిర్మాణాలు తప్ప ఎటువంటి పనులు జరగలేదు. పైగా మిర్చియార్డును ప్రభుత్వం ఇసుక వ్యాపారానికి అడ్డాగా మార్చింది. మిర్చి అమ్మకాలు జరగాల్సిన చోట ఇసుకను అమ్మారు. పల్నాట ప్రజలకు మరీ ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గ ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయుక్తమైన దుర్గి మిర్చియార్డును మూలనపెట్టింది ఈ వైసీపీ ప్రభుత్వం.





టీడీపీ హయాంలో నిర్మితమైన దుర్గి మిర్చియార్డు



పోస్టల్ బ్యాలెట్‌పై అస్పష్టత



- ఈసీ ఉత్తర్వులు ఇచ్చినా తొలగని అపోహలు
- ఫారం-12డీలపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ

గుంటూరు, మే 2 (ఆంధ్రజ్యోతి): పోస్టల్ బ్యాలెట్ కోసం ఓపీవోలు, ఇతర సిబ్బంది తమ ఫారం-12డీలను ఏ మండల ఏఆర్‌వోకు ఇవ్వాలో ఇప్పటికే ఎన్నికల సంఘం స్పష్టంగా పేర్కొన్నది. ఉద్యోగి పనిచేస్తున్న నియోజకవర్గంలోని ఏఆర్‌వోకే ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చినా ఇంకా కొంత మందిలో అపోహలు తొలగిపోలేదు. నేటికీ తమ ఓటు ఫలానా నియోజకవర్గంలో ఉంది, తాము ఇక్కడ పనిచేస్తున్నాం. ఎక్కడ ఓటు వేయాలి అంటూ ఇంకా అస్పష్టతతో ఉన్నారు. కాగా గత నెల 20నే ఈసీ ఈ విషయంలో అనుమానాలు తొలగిస్తూ మార్గదర్శకాలను జారీ చేసింది. ఈసీ జారీ చేసిన నిబంధనల ప్రకారం ఉద్యోగి ఎక్కడైతే పని చేస్తున్నాడో తన ఓటు వేరే నియోజకవర్గం/జిల్లాలో ఉన్నా ఫారం-12డీని మాత్రం పని ప్రదేశంలోని నియోజకవర్గ కేంద్రంలో ఉండే ఏఆర్‌వోకే ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ఇప్పటికే ముగిసింది. ఏఆర్‌వోలు తమ వద్దకు వచ్చిన ఫారం-12డీలను ఏ రోజుకు ఆ రోజు ఆర్‌వోలకు పంపాలి. వాటిల్లో సొంత నియోజకవర్గానివి ఆర్‌వోల వద్దనే ఉంచుకుని ఇతర నియోజకవర్గాలు/జిల్లాలవి జిల్లా ఎన్నికల అధికారికి పంపాలి. జిల్లాలోనే వేరే నియోజకవర్గంలో ఉద్యోగి ఓటు ఉంటే అక్కడి ఆర్‌వోకి సంబంధిత ఫారం-12డీలను జిల్లా ఎన్నికల అధికారి పంపించాలి. అదే వేరే జిల్లాలకు చెందిన వారి ఫారంలను ఓటరు ఐడీతో జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత డీఈవోకు పంపించాలి. ఇందుకోసం ఎన్నికల సంఘం గత నెల 28నే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఏపీ సచివాలయం వెలగపూడిలో ఏ జిల్లాకు ఆ జిల్లా ఫారంలను ఎక్ఛేంజ్ చేసుకునేందుకు ఫస్టు సెంట్రల్ ఎక్ఛేంజ్ పేరుతో కార్యక్రమాన్ని కూడా నిర్వహించింది. ఆ రోజున అన్ని జిల్లాల డీఈవోలు తమ సిబ్బందిని అక్కడికి పంపారు. ఇలా వచ్చిన ఫారాలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్లను సంబంధిత ఆర్‌వోల వద్ద నుంచి తెప్పించి మే 3న జరిగే సెకండ్ సెంట్రల్ ఎక్ఛేంజ్ రోజున వాటిని అందజేస్తారు. ఇలా పోస్టల్ బ్యాలెట్ తీసుకున్న వారు ఫెసిలిటేషన్ సెంటర్‌కు వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుంది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ని పీవోలు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్లకు మే 5న, ఓపీవోలకు మే 6న, పోలీసు సిబ్బంది, ఏవీఈఎస్, ప్రైవేటు వ్యక్తులకు మే 7న, ఇతర జిల్లా ఓటర్లకు మే 8న నిర్వహిస్తారు. పోలింగ్ అయిన పోస్టల్ బ్యాలెట్‌లు, వినియోగించని వాటిని అనెక్సూర్-6లో పేర్కొంటూ మే 10న వెలగపూడి సచివాలయంలో నిర్వహించే థర్డ్ సెంట్రల్ ఎక్ఛేంజ్‌లో అందజేయాలి.

కాంగ్రెస్‌తోనే హోదా.. అభివృద్ధి

- మహిళలకు ఏడాదికి రూ.లక్ష పథకం
- రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మాణిక్యం ఠాగూర్

గుంటూరు, మే 2: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని, గుంటూరు అభివృద్ధి జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గుంటూరు పర్యటనకు వచ్చిన ఆయన మాజీ ఎమ్మెల్యే, తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావుతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. లాలాపేటలో రోడ్‌షో నిర్వహించిన ఆయన పూల మార్కెట్ సెంటర్‌లో ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జీఎస్టీలో శ్లాబులు మార్చి ప్రజలకు ఊరట కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఏటా లక్ష రూపాయలను నేరుగా లబ్ధిదారులకు ఖాతాల్లో వేస్తామని తెలిపారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలతో ప్రజలు విసుగెత్తి పోయారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే మార్పు సాధ్యమవుతుందన్నారు. మస్తాన్‌వలి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప పదేళ్లలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. నగరాభివృద్ధిపై ఏ చర్చకైనా సిద్ధమేనని సవాల్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నూనె పవన్‌తేజ, కట్టా జవహర్‌బాబు, పలగాని రామకృష్ణ, అంబటి రత్తయ్య తదితరులున్నారు.




లాలాపేటలో ప్రచారం చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్, మస్తాన్‌వలి తదితరులు



రోడ్ షోలో ప్రసంగిస్తున్న మాణిక్యం ఠాగూర్ పక్కన మస్తాన్‌వలి, లింగంశెట్టి తదితరులు

నా ఎన్నికల ఖర్చు.. పదివేలే

- ఇందిరాగాంధీయే స్వయంగా వచ్చి నాకు బీ ఫాం ఇచ్చారు
- చంద్రబాబు, వైఎస్, నేనూ ఒకేసారి అసెంబ్లీలో అడుగుపెట్టాం
- నిజాయితీ, అభివృద్ధి చేసే వారినే ఎన్నుకోవాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు



గుంటూరు, మే2: టీడీపీ అధినేత చంద్రబాబు, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిలతో సమకాలికులైన గుంటూరు నగరానికి చెందిన లింగంశెట్టి ఈశ్వరరావు ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా 1978లో గుంటూరు-1 (ప్రస్తుతం గుంటూరు తూర్పు) నుంచి పోటీచేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆయనతో పాటు మాజీ సీఎం చంద్రబాబు, దివంగత సీఎం వైఎస్ఆర్‌లు ఒకేసారి అసెంబ్లీకి వెళ్ళారు. అప్పట్లో లింగంశెట్టికి ఎన్నికల కోసం అయిన ఖర్చు అక్షరాల రూ.10వేలకు కూడా మించలేదు. అదీ ఆయన మామ సొంత ఖర్చులు వెచ్చించి ఎన్నికలు చేశారు. అప్పట్లో ఎవరికి వారు అభిమానులు, కార్యకర్తలు ఖర్చులు పెట్టుకునేవారు. ప్రస్తుతం ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని చూసిన లింగంశెట్టి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నాటి - నేటి పరిస్థితులపై మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...

- అప్పట్లో నేను ఇందిరా నవసమాజ్ నిర్మాణ సమితి సంస్థ పేరుతో విస్తృతమైన సేవలందించాం. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు గుర్తించిన ఇందిరాగాంధీయే అప్పట్లో స్వయంగా గుంటూరు వచ్చి 1978 ఎన్నికలకు నాకు గుంటూరు -1 అభ్యర్థిగా పోటీ చేసేందుకు బీ ఫాం అందజేయటం మరిచిపోలేనిది. అప్పట్లో రాజకీయ ఉద్దండులైన ఆచార్య ఎన్‌జీ రంగా, పీవీ నరసింహరావు, పీ రాజారామ్‌లు వచ్చి నా తరపున ప్రచారం చేశారు. నా వద్ద డబ్బు లేకపోతే మా మామ చింతా వెంకటరత్నం ఎన్నికల ఖర్చు సమకూర్చారు. మొత్తంగా రూ.10వేలకు కూడా మించలేదు. ఆ ఎన్నికల్లో విజయం సాధించా.
- 1978లో చంద్రబాబు, నేనూ ఇందిరా కాంగ్రెస్ నుంచి గెలుపొందితే వైఎస్ రాజశేఖరరెడ్డి రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందాడు. ఆ తరువాత నేను భవనం వెంకటరామిరెడ్డి వైఎస్ఆర్‌తో మాట్లాడి రెడ్డి కాంగ్రెస్ నుంచి ఇందిరా కాంగ్రెస్‌లోకి తీసుకొచ్చాం. ఆ తరువాత భవనం వెంకటరామిరెడ్డి కేబినెట్‌లో చంద్రబాబు, వైఎస్ఆర్‌లు మంత్రులుగా పనిచేశారు. ఆ తరువాత నేను ప్రభుత్వ విప్‌గా వ్యవహరించా. గుంటూరులో 20వేల కుటుంబాలకు ఇళ్ళ స్థలాల పట్టాలిచ్చాం. నాగార్జున యూనివర్శిటీ పాలకవర్గ మెంబర్‌గా దూర విద్యా కేంద్రాన్ని తీసుకొచ్చాం.
- అప్పట్లో ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చారు. ప్రస్తుతం రాజకీయాలు వ్యాపారాలుగా మారాయి. ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యం పెరగటం, ధన ప్రవాహం ఎక్కువవటంతో రాజకీయాలు ఖరీదయ్యాయి. సామాన్యుడు రాజకీయాల్లోకి రాకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదమన్నారు.
- నిజాయితీ వ్యక్తిత్వం, అభివృద్ధి చేసే నాయకుడితో పాటు ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండే నాయకుడిని ప్రజలు ఎన్నుకోవాలి. గుంటూరు జిల్లా ప్రజలు విజ్ఞులు, నాటి నుంచి నేటి వరకు డబ్బు లేని వారిని గెలిపించారు... డబ్బులున్న వారినీ గెలిపించారు. ఎప్పటికప్పుడు పనిచేయని నాయకుడికి జిల్లా ప్రజలు తమ ఓటు పవర్ ఏంటో చూపించారు కూడా.

ఘనంగా కోడెల శివప్రసాదరావు జయంతి



డాక్టర్ కోడెల శివప్రసాదరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ లావు, జిలానీ తదితరులు

నరసరావుపేట టౌన్, మే 2: నరసరావుపేటలోని ఎన్‌జీవో కాలనీలో ఉన్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కార్యాలయంలో గురువారం డాక్టర్ కోడెల శివప్రసాదరావు 76వ జయంతి నిర్వహించారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు చిత్రపటానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ నివాళులు అర్పించారు.



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ తధితరులు

నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో...

నరసరావుపేట టౌన్, మే 2: నరసరావుపేట పట్టణంలోని టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు 76వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు చిత్రపటానికి పూలామాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీదర్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రజలకు సేవలు అందించిన గొప్ప నాయకుడని, వైద్యుడిగా, రాజకీయ నాయకుడిగా ఎనలేని సేవలను అందించారన్నారు. పల్నాడు ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగిన నేత కోడెల శివప్రసాదరావు అని, ఆయన పల్నాడు ప్రాంత ప్రజల్లో హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు కొమ్మాలపాటి సాయి సుధాకర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కొట్టా కిరణ్, జనసేన పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి షేక్ అబ్దుల్ రవూఫ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు బడే బాబు, సుభానీ, రంగిశెట్టి రామకృష్ణ, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇన్నమూరి శ్రీనివాస్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం తపించిన కోడెల

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, మే 2: నిరంతరం నియోజకవర్గం కోసం తపించిన కోడెల లాంటి నాయకుడు దూరం కావడం బాధాకరం అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం నరసరావుపేటలోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో డాక్టర్ కోడెల శివప్రసదరావు 76 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ నాలుగు దాశాబ్దాల పాటు నీతి, నిజాయితీతో రాజకీయం చేసిన కోడెల శివప్రసాదరావుపై జగన్‌రెడ్డి సోషల్ మీడియా మాఫియా చేసిన ఆరోపణలు దుర్మార్గం అన్నారు పులిలా బతికిన కోడెలను వేధించి, వెంటాడిన జగన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి కోడెలకు అసలైన నివాళి అర్పిద్దామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ జనసేన. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



కోడెల జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న కోమటి జయరాం, పాల్గొన్న డాక్టర్ కోడెల శివరామకృష్ణ, నాగసరపు సుబ్బరాయగుప్తా, కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

జమీందారు ఫంక్షన్ హాల్‌లో...

నరసరావుపేట టౌన్, మే 2: పట్టణంలో జమీందారు పంక్షన్ హాల్‌లో డాక్టర్ కోడెల శివప్రసాదరావు 76వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, ఎన్ఆర్ఐ కోమటి జయరాం, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ షేక్ మీరావలి, టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, వల్లెపు కృపారావు, బొల్లినేని సాయిరాఘవ, కడం నాగజ్యోతి, కనుమూరి లక్ష్మి, కొండ్రుగుంట లక్ష్మి, మాజీ ఎంపీపీలు కొమ్మాలపాటి ప్రభాకర్‌రావు, మొండితోక రామారావు, పోకా శ్రీనివాసరావు, వల్లెపు నాగేశ్వరరావు, షేక్ మన్నాన్‌షరీఫ్, షేక్ మస్తాన్ షరీఫ్, మందాడి రవి, కొట్టా కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.

● నరసరావుపేట రూరల్, మే 2: ప్రజా నాయకుడు, కోటప్పకొండ అభివృద్ధి ప్రదాత డాక్టర్ కోడెల శివప్రసాదరావు అని పలువురు శ్లాఘించారు. రావిపాడు రోడ్డులోని కాకతీయ కమ్మ హాస్టల్‌లో కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. నరసరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు.

వినుకొండలో...

వినుకొండ టౌన్, మే 2: నవ్యాంధ్ర తొలిస్పీకర్, మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతిని స్థానిక టీడీపీ కార్యలయంలో గురువారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కోడెల చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం నియోజకవర్గం అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఎంతో మందిని టీడీపీలో నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత కోడెలకే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చిన గొప్ప నాయకుడని, అలాంటి గొప్ప వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, ఎం.మురళీకృష్ణయాదవ్, ఎం.కృష్ణ, చిరంజీవి, కె.కోటిరెడ్డి, బెల్లంకొండ సైదులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎక్సైజ్ నేరాలపై సమీక్ష

నరసరావుపేట లీగల్, మే 2: త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ సాధారణ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కమిషనర్ రవి ప్రకాష్ ఆదేశాల మేరకు నెల్లూరు డిప్యూటీ నోడల్ కమిషనర్ కే హేమంత్ నాగరాజు గురువారం నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్సైజ్ నేరాల అదుపుపై స్థానిక అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేసిన దాడుల గురించి సమీక్షించారు. నేరాల అదుపునకు తగు సూచనలు చేశారు. నాన్ డ్యూటీపై పెయిడ్ లిక్కర్ అనధికార మద్యం కేసుల్లో పాత ముద్దాయిలను బైండోవర్ చేయటానికి తగుచర్యలు తీసుకోవాలని నరసరావుపేట సీఐ నయనతారను ఆదేశించారు. సమీక్షలో నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఖాజా మొహిద్దీన్, ఇన్‌స్పెక్టర్ నయనతార, సిబ్బంది పాల్గొన్నారు.

పింఛను లబ్ధిదారులు ఆందోళన చెందొద్దు: డీఆర్‌డీఏ పీడీ

శావల్యాపురం, మే 2: జిల్లావ్యాప్తంగా పింఛన్ల పంపిణీ సజావుగా జరుగుతుందని, లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్ అన్నారు. శావల్యాపురంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకును ఆయన గురువారం సందర్శించారు. కొందరు పింఛను లబ్ధిదారులు బ్యాంకులో ఉండడాన్ని గమనించి పీడీ వారిని ఆరా తీయగా ఈకేవైసీ కోసం వచ్చామన్నారు. జాప్యం లేకుండా ఈకేవైసీ పూర్తిచేసి వారికి కూడా నగదును అందించాలని పీడీ తెలిపారు. ఏనుగుపాలెం బ్యాంకులో పింఛను నగదును బకాయిలకు జమ చేసుకొంటున్నారని కొందరు పీడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన లీడ్ బ్యాంక్ మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పింఛను నగదును బకాయిలకు జమ చేసుకోవడానికి వీల్లేదని, వెంటనే లబ్ధిదారులకందించాలని బ్యాంకు మేనేజర్‌కు తెలిపారు. పీడీ మాట్లాడుతూ ఆధార్‌లింక్ ఉన్న ఖాతాలకు ప్రభుత్వం పింఛను నగదు మొత్తాన్ని జమచేసిందని, ఆధార్ లింక్ లేనివారిలో జిల్లావ్యాప్తంగా 87శాతం మందికి సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ తిరిగి పింఛన్ల పంపిణీని పూర్తిచేశారన్నారు. శావల్యాపురంలో 6025 మందికి గాను 4306 మంది ఖాతాలకు నగదు జమైందని, మిగిలిన వారిలో 89 శాతం మందికి పంపిణీ పూర్తి చేశారన్నారు. ఆయనతో పాటు ఎంపీడీవో కొర్రపాటి కవితాచౌదరి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ హనుమనాయక్, ఏపీఎం వాసుబాబు పాల్గొన్నారు.

పేదల ప్రాణాలతో సీఎం జగన్ చెలగాటం: ప్రత్తిపాటి

ప్రత్తిపాటి సమక్షంలో 50ఎస్టీ కుటుంబాలు టీడీపీలో చేరిక



టీడీపీలో చేరిన గొట్టిపాడు ఎస్టీ కుటుంబాలు

చిలకలూరిపేట, మే 2: ముఖ్యమంత్రి జగన్ పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని, వాటిని తక్షణం మానుకోవాలని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు గురువారం అన్నారు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడుకు చెందిన 50ఎస్టీ కుటుంబాలు తెలుగుదేశంలో చేరాయి. పట్టణంలోని ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారంతా తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ వరసగా రెండో నెలలో కూడా పింఛనుదారుల ప్రాణాలు తీస్తున్న దుర్మార్గపు ముఖ్యమంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని, అతడి కుట్రలకు వంతపాడుతున్న అధికారులందరినీ తక్షణం విధుల నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మానవత్వం ఉన్న ఎవరైనా ఇలాంటి ఎండల్లో అవ్వాతాతల ప్రాణాల్ని ఫణంగా పెట్టి రాజకీయ ప్రయోజనాలకు పాకులాడతారా అని దుయ్యబట్టారు. గత నెలలో, ఈ నెలలో రాష్ట్రంలో జరుగుతున్న పింఛను మరణాలన్నింటినీ జగన్ హత్యలుగానే భావించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత నిర్దయగా వ్యవహరిస్తున్న జగన్‌కు, అతడి పార్టీకి ఎన్నికల్లో ప్రజల నుంచి పరాభవం తప్పదన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన టీడీపీ నేత తాళ్లూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఓటర్ల మొగ్గు కూటమి వైపే: వెంకటకుమారి

చిలకలూరిపేట, మే 2: రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఓటర్లందరి మొగ్గు తమవైపే ఉందని చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి అన్నారు. వైసీపీతోపోల్చితే ఎన్నోరెట్లు మెరుగ్గా ఉన్న కూటమి మేనిఫెస్టోకు మహిళలతో పాటు రాష్ట్రంలోని ఓటర్లందరూ నీరజనాలు పడుతున్నారని తెలిపారు. గురువారం చిలకలూరిపేట 9వ వార్డులో ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతుగా ఆయన సతీమణి వెంకటకుమారి, కుమార్తె స్వాతి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సూపర్-6 పథకాలను వివరించి అంతా సైకిల్ గుర్తుపైనే ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

భూములు ఆన్‌లైన్‌లో ఉన్నాయో లేదో చూసుకోవాలి: శరత్

యడ్లపాడు, మే 2: ఎన్నికలు పూర్తయి కూటమి ప్రభుత్వం ఏర్పడే వరకు ప్రజలంతా తమ భూములను ఆన్‌లైన్‌లో చెక్ చేసుకుంటూ ఉండాలని చిలకలూరిపేట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు ప్రత్తిపాటి శరత్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని కారుచోల, గుత్తావారిపాలెం గ్రామాలలో తండ్రి ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరువాల్లో ఉన్న ఆస్తిపత్రాలు బీరువాల్లో ఉండగానే వైసీపీ నేతలు ఆన్‌లైన్‌లో భూములు మార్పించుకుని ఆస్తులు కొట్టేస్తున్న ఘటనలు ఉంటున్నాయన్నారు.

● చిలకలూరిపేట అర్బన్, మే 2: సరిగ్గా ఎన్నికలకు పది రోజుల ముందు చిలకలూరిపేటకు వచ్చి హడావుడి చేస్తున్న వైసీపీ నాయకుడు మరో పది రోజుల్లో ఇక్కడ ఓడిపోయి వెళ్ళిపోతాడని మాజీమంత్రి, స్థానిక కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ జోస్యం చెప్పారు. బుధవారం రాత్రి మండలంలోని కోమటినేనివారిపాలెం, గంగన్నపాలెంలలో తన తండ్రి ప్రత్తిపాటికి మద్దతుగా శరత్ ప్రచారం నిర్వహించారు. స్థానికంగా అందుబాటులో ఉండి అభివృద్ధి చేసే తన తండ్రి ప్రత్తిపాటి పుల్లారావును శాసనసభకు, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కోండ్రుపాడు, వైఎస్సార్ కాలనీలో ప్రత్తిపాటి ప్రచారం

చిలకలూరిపేట, మే 2: ప్రజలంతా జగన్ అయిదేళ్ల పాలనలో ఏం చేశారు... తమ మేనిఫెస్టోతో వచ్చే అయిదేళ్లలో ఎంత మేలు జరగబోతోందో లెక్కలు చూసుకునే కూటమి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు గురువారం చిలకలూరిపేట 38 డివిజన్ కోండ్రుపాడు, వైఎస్సార్ కాలనీలో ప్రత్తిపాటి పుల్లారావు ప్రచారం నిర్వహించారు. స్థానిక 38వ వార్డులో రెండు మూడు ప్రధాన సమస్యలు ఉన్నాయని, కోండ్రుపాడు చెరువును బాగుచేసి దానికి వాకింగ్ ట్రాక్ వేయిస్తామన్నారు. కుప్పగంజి వాగుపై వంతెన నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీలతో గెలిచిన నియోజవర్గాల్లో చిలకలూరిపేటను ముందు వరసలో నిలిపాలన్నారు.



చిలకలూరిపేట 9వ వార్డులో ప్రచారం చేస్తున్న ప్రత్తిపాటి వెంకటకుమారి, స్వాతి



కారుచోలలో ఎన్నికల ప్రచారం చేస్తున్న శరత్

తండాల్లో జీవీ ఆంజనేయులు జోరుగా ప్రచారం



గాడితండాలో ప్రచారంలో పాల్గొన్న టీడీపీ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు

బొల్లాపల్లి, మే 2: మండలంలోని పలుకూరు, రామాపురం, పలుకూరుతండా, ఎనిమిది తండా, గాడి తండా, సోమ్ల వాగు తండా సుగాలీలు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులుకు బ్రహ్మరథం పట్టారు. సుగాలీ నృత్యాలు, హారతులతో తండాలు హోరెత్తి పోయాయి. ఇంటింటికి వెళ్లి కూటమి మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధులకు నాలుగు వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అక్క చెల్లెమ్మలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం, వినుకొండ నియోజకవర్గంలో ఏటా రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వినుకొండలో సంవత్సరానికి ఒకసారి 20 కంపెనీలను తీసుకు వచ్చి ఉద్యోగ మేళాతో నిర్వహిస్తామన్నారు. వరిక పూడిశెల ప్రాజెక్టును పూర్తి చేసి ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి తాగునీరు సరఫరా చేస్తామన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోవిందునాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, హనుమానాయక్, ఏడుకొండలు నాయక్, తిప్పిశెట్టి వెకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు



టీడీపీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గోనుగుంట్ల లీలావతి

వినుకొండ, మే 2: ఈపూరు మండలం యర్రగుంటతండ, కొచ్చర్ల ఎస్సీ కాలనీల్లోని సుమారు 15 కుటుంబాలు అధికార వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌డీఏ బలపర్చిన కూటమి అభ్యర్థులు జీవీ ఆంజనేయులుతోపాటు ఎంపీ అభ్యర్థి కృష్ణదేవరాయలును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

నాదెండ్ల మండలంలో టీడీపీ నాయకుల ప్రచారం


నాదెండ్ల, మే 2: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని సాతులూరు, తూబాడు, నాదెండ్ల, ఎడుగుంపాలెం, అమీన్‌సాహెబ్‌పాలెం తదితర గ్రామాల్లో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి సూపర్-6 పథకాలపై అవగాహన కల్పించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఆధ్వర్యంలో కనపర్రు, ఇర్లపాడు, అప్పాపురం, బుక్కాపురం తదితర గ్రామాల్లో ఆర్యవైశ్య కుటుంబీకుల ఇళ్ళకు వెళ్ళి పథకాల గురించి వివరించారు. ఈ నెల 5వ తేదీన చిలకలూరిపేటలో జరిగే ఆర్యవైశ్య సమావేశానికి హాజరై ప్రత్తిపాటి, శ్రీకృష్ణదేవరాయలకు మద్దతు ఇవ్వాలని కోరారు.

టీడీపీ అభిమానికి ఆర్థికసాయం

యడ్లపాడు, మే 2: గాయపడిన టీడీపీ అభిమానికి టీడీపీ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. యడ్లపాడు ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ అభిమాని కారుచోల కమలబాబు బొప్పూడిలో జరిగిన కూటమి ప్రజాగళం సభకు వెళ్లి తిరిగి వస్తూ ద్విచక్రవాహనంపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతను నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. కమలబాబును ఇటీవల మాజీమంత్రి ప్రత్తిపాటి పరామర్శించారు. గురువారం టీడీపీ మండల కార్యదర్శి కాకుమాను చంటి, నాయకులు పోపూరి వెంకయ్య రత్తయ్య, ప్రసాదు, నాగేశ్వరరావు, రామారావు, జి. హరిబాబు, ఎ.రామయ్య జి.రవికిరణ్ తదితరులు కమలబాబుకి సాయం అందించారు.

బీరువా పగలగొట్టి బంగారం, నగదు చోరీ

గుంటుపాలెం (శావల్యాపురం) మే 2: గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బీరువా తలుపులు పగులగొట్టి బంగారు ఆభరణాలు, నగదును చోరీచేసిన ఘటన మండలంలోని గుంటుపాలెంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మద్దినేని చినవెంకటేశ్వరరావు (బుల్లోడు) కుటుంబసభ్యులతో కలసి ఇంటి వెనుకనున్న ఖాళీ స్థలంలో నిద్రిస్తుండగా 10.30గంటల సమయంలో వర్షం కురవడంతో ఇంటి ముందున్న వరండాలో పడుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వెనుకనున్న తలుపుల నుంచి వచ్చి బీరువా తలుపులు పగులగొట్టి దానిలోని 10 సెవర్ల బంగారు ఆభరణాలు, 52వేలు నగదును అపహరించారు. ఉదయాన్నే తలుపులు తీసి ఇంట్లోకొచ్చిన చినవెంకటేశ్వరరావు బీరువా తలుపులు పగులగొట్టి ఉండడంతో పరిశీలించగా బంగారం, నగదు లేకపోవడంతో చోరీకి గురైనట్లు గుర్తించి వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల సమాచారంతో క్లూస్ టీంసభ్యులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు, వేలిముద్రలు సేకరించారు. కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా సురేష్ తెలిపారు.



వంగవీటి రాధను ప్రచారానికి ఆహ్వానిస్తున్న డాక్టర్ పాకనాటి కృష్ణ స్రవంత్ తదితరులు

7న కాపుల ఆత్మీయ సమావేశం

నరసరావుపేట టౌన్, మే 2: నరసరావుపేట పట్టణంలో 7న కాపుల ఆత్మీయ సమావేశం జరగనున్నది. అదేవిధంగా వంగవీటి రాధ ఎన్నికల ప్రచారం నరసరావుపేటలో నిర్వహిస్తారు. గురువారం విజయవాడలో వంగవీటి రాధను టీడీపీ నియోజవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అల్లుడు డాక్టర్ పాకనాటి కృష్ణస్రవంత్ ఆహ్వానించారు. నరసరావుపేటలో డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో నిర్వహించే కాపుల ఆత్మీయ సమావేశంలో వంగవీటి రాధ పాల్గొననున్నారు. గడప గడపకు వెళ్ళి ఎన్డీఏ మేనిఫెస్టో, కాపుల సంక్షేమం గురించి వివరించేలా ప్రణాళిక రచించారు. కార్యక్రమంలో కాపు నాయకులు పాల్గొన్నారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: జిల్లా వైద్యాధికారి

నాదెండ్ల, మే 2: ఎండలు, వడగాల్పులతో ప్రజలు ఇబ్బందులుపడే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బీ రవి అన్నారు. మండల కేంద్రమైన నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యడ్లపాడు, కావూరు, గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందితో పలు విషయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్యూనిజేషన్ తదితర విషయాలపై సమీక్షతో పాటు అవగాహన కల్పించారు.

నియోజకవర్గ ఓటర్ల తుది జాబితా వెల్లడి

చిలకలూరిపేట, మే 2: చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ నెలలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను అధికారులు ప్రకటించారు. నియోజకవర్గంలో మొత్తం 239 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్నారు. ఒకటి నుంచి 57వ నెంబరు వరకు సంఖ్య పోలింగ్ కేంద్రాలను నాదెండ్ల మండలంలో 58 నుంచి 114 వరకు, యడ్లపాడు మండలంలో 115 నుంచి 131, 206 నుంచి 239వరకు సంఖ్య ఉన్న పోలింగ్ కేంద్రాలను చిలకలూరిపేట మండలంలో, చిలకలూరిపేట పట్టణంలో 132నుంచి 205నెంబరు వరకు పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. చిలకలూరిపేట పట్టణంలో మొత్తం ఓటర్ల సంఖ్య 86,840గా నిర్ధారించారు. ఇందులో పురుషులు 40,754, మహిళలు 46,064గా ఉన్నారు. చిలకలూరిపేట మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 42,256 కాగా ఇందులో పురుషులు 20,349, మహిళలు 21,907గా ఉన్నారు. యడ్లపాడు మండలంలో మొత్తం ఓటర్లు 44,381 ఉండగా ఇందులో పురుషులు 21,393, మహిళలు 22,988గా ఉన్నారు. నాదెండ్ల మండలంలో మొత్తం ఓటర్లు 53,169 మంది ఉండగా వీరిలో పురుషులు 25,896మంది, మహిళలు 27,246మంది ఉన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,26,646గా ఉండగా వీరిలో పురుషులు 1,08,392, మహిళలు 1,18,205, థర్డ్‌జండర్లు 49గా ఉన్నారు. నియోజకవర్గం మొత్తంలో పురుషుల కంటే మహిళా ఓటర్లు పదివేలమంది ఎక్కువగా ఉన్నారు.

గ్రామాల్లో సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు: రూరల్ ఎస్ఐ

చిలకలూరిపేట, మే 2: ఈ నెల 13వ తేదీన జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చిలకలూరిపేట మండల పరిధిలోని గ్రామాల్లోని ప్రజలు ప్రశాంతంగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ రవి కృష్ణ గురువారం తెలిపారు. గ్రామాల్లో సమస్యలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రశాంత పోలింగ్ కోసం ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్

నరసరావుపేట రూరల్, మే 2: పురపాలక సంఘ మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్రారెడ్డి పురపాలక సంఘం పరిధిలో ఉన్న 100 పోలింగ్‌స్టేషన్లను మునిసిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మున్సిపల్ ఇంజనీర్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సంబంధిత పోలింగ్ స్టేషన్ బూత్ లెవెల్ ఆఫీసర్లుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్‌స్టేషన్ నందు ఓటర్లకు ఏర్పాటు చేయవలసినటువంటి మౌలిక వసతులు మరియు ముందస్తు తీసుకోవాల్సిన చర్యలు పై సంబంధిత అధికారులకు సూచలిచ్చారు.

కొండకావూరులో డాక్టర్ అరవిందబాబు ప్రచారం



కొండకావూరులో వైసీపీ నుంచి టీడీపీలోకి వస్తున్న వారిని ఆహ్వానిస్తున్న డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట రూరల్, మే 2: నరసరావుపేట మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వచ్చింది. నరసరావుపేట మండలం కొండకావూరులో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం కొండకావూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దేశిబోయిన కుమారి, మర్రిపూడి హనుమంతరావు ఆధ్వర్యంలో వైసీపీకి చెంది 50కుటుంబాల వారు డాక్టర్ చదలవాడ అరవిందబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కపిలవాయి విజయకుమార్, వేల్పుల సింహాద్రియాదవ్, లాయర్ చెన్నపరెడ్డి, మానుకొండ జాహ్నవి, కె.కోటిసుబ్బారావు, డి.కుమారి, సి.శివనాగు, ఎం.హనుమంతరావు, బత్తుల బాలయ్య, మేకల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

● నరసరావుపేట రూరల్, మే 2: నరసరావుపేట పట్టణంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ సర్వే రాళ్లపై, పట్టా పుస్తకాలపై జగన్‌రెడ్డి బొమ్మ వేసుకున్నారన్నారు. ఇప్పుడు మరోసారి జగన్‌రెడ్డి గెలిస్తే భూములన్నీ వారు కబ్జా చేయడం తధ్యం అన్నారు. జగన్‌రెడ్డి నియంతృత్వాన్ని పాతిపెట్టి ప్రజాస్వామ్యాన్ని వైసీపీ సమాధిపై నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● రొంపిచర్ల: మండలంలోని కొనకంచివారిపాలెం, చాకలికుంట, నలగార్లపాడు గ్రామాలకు చెందిన పలు కుటుంబాలు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి అభ్యర్థి అరవిందబాబు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ దౌర్జన్యాలకు భయపడి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రాగానే అదరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పులుకూరి జగ్గయ్య, గాడిపర్తి సురేష్, పల్లెల నాగిరెడ్డి, మొండితోక రామారావు, ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలానికి బీఎస్‌ఎఫ్ బలగాల రాక

రొంపిచర్ల, మే 2: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మండలానికి 80మంది బీఎస్ఎఫ్ బలగాలు గురువారం వచ్చినట్టు ఎస్ఐ రవీంద్ర తెలిపారు. రొంపిచర్లలోని జడ్పీ పాఠశాలలో వీరికి వసతి కల్పించారు. ఇక్కడకు వచ్చిన సిబ్బందిని అధికారుల ఆదేశాల మరకు గ్రామాలకు కేటాయిస్తామని పేర్కొన్నారు.